PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 81 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శుక్రవారం 21 మార్చి 2025

**మామిడి పండ్ల మార్కెట్‌ను మంత్రి కొండ సురేఖతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**




**కళ్యాణ లక్ష్మి, సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి**




# ఛత్తీస్‌ఘడ్ ఎన్‌కౌంటర్లో 22 మంది మావోల హతం

**● నక్సల్స్ ముక్త భారత్‌లో పెద్ద విజయమన్న అమిత్ షా**



**న్యూఢిల్లీ,20(పిసిడబ్ల్యూ న్యూస్):** ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన కాల్పుల్లో (22 మావోయిస్టులు మృతి చెందారు. దీంతో మావోలకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఇటీవలి ఎన్‌కౌంటర్లలో పదుల సంఖ్యలో మావోలు హతమవుతున్నారు. ఈ ఘటనపై కేంద్రమంత్రి అమిత్ షా స్పందించారు. భారత్‌ను నక్సల్ రహిత దేశంగా మార్చేందుకు చేపట్టిన ఆపరేషన్‌లో ఇది మరో పెద్ద విజయమని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్రం

వివరాలు 2లో

## అర్హత ఉన్నవారు భరణం కోరడం తగదు

**భరణం కేసులపై ఢిల్లీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు**







# ఏడాదిలోనే 59వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మాది

**● కారుణ్యనియామకాలపై గతంలో నిర్లక్ష్యం చేశారు ● జాబ్ క్యాలెండర్‌తో పాటు..కారుణ్య నియామకాలు ● నిరుద్యోగులను మోసం చేసినందుకే బిఆర్ఎస్ ఓటమి ● మిస్ వరల్డ్ పోటీలతో హైదరాబాద్‌కు పేరుతో పాటు బిజినెస్ ● బిల్డ్ నౌ పోర్టల్ ప్రారంభోత్సవంలో సిఎం**

**హైదరాబాద్, 20(పిసిడబ్ల్యూ న్యూస్):** దశాబ్ద కాలం అవకాశాల కోసం ఎదురుచూసిన మీ కల నెరవేరు తోంది. ఇదొక అనిర్వచనీయ సందర్భం. ఉద్యోగాల్లో చేరుతున్న మీ అందరికీ అభినందనలు. మీరంతా తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాము లయ్యే అవకాశం వచ్చింది. జీవిత కాలం గుర్తుండిపోయే సందర్భం. తెలంగాణను ఒక అద్భుతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుకోవడంలో మీరంతా భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్న అభ్యర్థులను ఉద్దేశించి పిలుపునిచ్చారు. 'ప్రజా ప్రభుత్వం-కొలువుల పండుగ' పేరిట పంచాయతీ రాజ్ శాఖ, గ్రామీణాభివృద్ధి, మున్సిపల్ వ్యవహారాల శాఖల్లో కారుణ్య, ఇతర నియామకాల కింద 922 మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందజేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కుటుంబ సభ్యుల నుంచి వారసత్వంగా మీకు చెందాల్సిన ప్రభుత్వ ఉద్యోగాలు గత ప్రభుత్వాలు దాదాపు 2015 నుంచి కారుణ్య నియామకాలు చేపట్టక పోవడంతో జీవితంలో అత్యంత విలువైన మీ సమయం కాలగర్భంలో కలిసిపోయింది. తెలంగాణ ఏర్పడితే ఖాళీలన్నింటినీ భర్తీ చేసి యువతలో ఒక విశ్వాసాన్ని, ఆత్మస్థయిర్యాన్ని పెంచడానికి ప్రభుత్వాలు పనిచేస్తాయని భావించారు. కానీ యువతీ యువకుల పట్ల గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే 57,924 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశాం. ఉద్యోగం జీవితంలో వారికి ఒక మరుపురాని గొప్ప అనుభూతిగా మిగిలిపోతుంది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ఏ రాష్ట్రంలోనూ

వివరాలు 2లో



## బండి సంజయ్‌కు హైకోర్టులో భారీ ఊరట

**- జిహెచ్ఎంసి ఎన్నికల కేసు కొట్టివేత**

**హైదరాబాద్, 20(పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు హైకోర్టులో భారీ ఊరట లభించింది. గత జీహెచ్ఎంసీ ఎన్నికల ప్రచార సమయంలో మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రసంగించారనే ఆరోపణలపై సికింద్రాబాద్ మార్కెట్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఆయనపై ఛార్జ్‌షీట్ కూడా దాఖలైంది. అయితే, తగిన ఆధారాల్లేవన్న కారణంతో హైకోర్టు ఈ కేసును కొట్టివేసింది. జీహెచ్ఎంసీ ఎన్నికల సందర్భంగా బీజేపీ నాయకుడు బండి సంజయ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మత విద్వేషాలను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారని కొందరు

వివరాలు 2లో

# నేటి నుంచి తెలంగాణలో టెన్త్ పరీక్షలు

- ఉదయం 9.30 నుంచి ప్రారంభం
- 5 నిముషాల గ్రేస్ పీరియడ్ ప్రకటన
- పక్కాగా ఏర్పట్లు చేసిన విద్యాశాఖ



**హైదరాబాద్, 20(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు శుక్రవారం మార్చి 21నుంచి ప్రారంభంకానున్నాయి. మార్చి 21న ప్రారంభమై ఏప్రిల్ 4 వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. ఇప్పటికే అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇంటర్మీడియట్ పరీక్షల మాదిరి పదో తరగతి పరీక్షలకు కూడా ఐదు నిమిషాలు గ్రేస్-టైం ఇస్తున్నట్లు- విద్యాశాఖ ప్రకటించింది. అంటే ఉదయం 9:30 గంటలకు పరీక్ష ప్రారంభంకానుండగా.. 9:35 వరకు ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతిస్తామని, ఆ తర్వాత వచ్చే విద్యార్థులను మాత్రం ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబోమని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ కృష్ణారావు తెలిపారు. ఇప్పటికే హాల్‌టికెట్లు విడుదల చేశామని, విద్యార్థులు వెబ్‌సైట్ నుంచి నేరుగా డౌన్‌లోడ్

వివరాలు 2లో



# అధికారం పోయినా ప్రజల్లో అభిమానం పోలేదు

- విషప్రచారంతోనే బిఆర్ఎస్ అధికారం కోల్పోయింది
- అభివృద్ధి పనుల ముందు విషప్రచారమే గెలిచింది
- ప్రజల పక్షాన కొట్లాడుతున్న కార్యకర్తలు వీరులు
- సూర్యాపేట సభలో కెటిఆర్ ప్రసంగం

**సూర్యాపేట, 20(పిసిడబ్ల్యూ న్యూస్):** ఓ సింగర్ చెప్పినట్లుగా...అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమికి అసూయ, ద్వేషం, ఆశ కారణమైనట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మూడింటి వల్లే బీఆర్ఎస్ పార్టీ అనుకున్నన్ని సీట్లు సాధించలేకపోయిందని ఆ సింగర్ చెప్పారని కేటీఆర్ తెలిపారు. సూర్యాపేటలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్

వివరాలు 2లో

## కోలపల్లి వద్ద రోడ్డు ప్రమాదం




## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు

**- హరీష్ రావు,మాజీ డిసిపి రాధాకిషన్ రావుల కేసు కొట్టివేత**



**హైదరాబాద్, 20(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి హరీష్ రావు , మాజీ డీసీపీ రాధాకిషన్ రావులకు

వివరాలు 2లో

## రెండు రోజుల పాటు తెలంగాణలో వర్షాలు



**హైదరాబాద్,20(పిసిడబ్ల్యూ న్యూస్):** ద్రోణి కారణంగా రాగల రెండు రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా ఉత్తర, ఈశాన్య తెలంగాణ జిల్లాల్లో గురు, శుక్రవారాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. అంతేకాకుండా కొన్ని ప్రాంతాల్లో వడగళ్ల వాన కూడా పడే అవకాశం ఉందని హెచ్చరించింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొంది. ఈ ద్రోణి ప్రభావం వల్ల రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు రెండు డిగ్రీల వరకు తగ్గొచ్చని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఉత్తర, ఈశాన్య తెలంగాణ జిల్లాల్లో వర్షాలు : వాతావరణ శాఖ తెలంగాణ ప్రజలకు చల్లని కబురందించింది. ఉత్తర,

వివరాలు 2లో

# ఛత్తీస్‌ఘడ్ ఎన్‌కౌంటర్లో 22 మంది మావోల హతం

(మొదటి పేజీ తరువాయి)

నక్సలైట్ల పట్ల కఠిన వైఖరి అవలంబిస్తోందని పేర్కొన్నారు. అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తున్నా కొందరు నక్సలైట్లు- లొంగిపోవడం లేదు. అలాంటి వారి పట్ల మోదీ సర్కార్ కఠిన వైఖరి అవలంబిస్తోంది. మన సైనికులు 'నక్సల్ ముక్త్ భారత్ అభియాన్' దిశలో మరో పెద్ద విజయాన్ని సాధించారు. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, కాంకెర్‌లలో మన భద్రతా దళాలు నిర్వహించిన రెండు వేర్వేరు ఆపరేషన్లలో 22 మంది నక్సలైట్లు- హతమయ్యారు. 2026 మార్చి 31 నాటికి దేశం మావోయిస్టు రహితంగా మారుతుంది' అని 'ఎక్స్' (ట్విటర్) వేదికగా అమిత్ షా పేర్కొన్నారు. కాగా.. ఒకే రోజు బీజాపుర్, కాంకెర్ జిల్లాల్లో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లు జరిగాయి. ఈ కాల్పుల్లో 22 మంది నక్సలైట్లు- ప్రాణాలు కోల్పోయారు. ఈ ఎదురు కాల్పుల్లో ఓ జవాను అమరుడయ్యారు. ఈ విషయాన్ని అధికారులు వెల్లడించారు. బీజాపుర్ - దంతెవాడ జిల్లాల సరిహద్దులో ఉన్న గంగలూరు పరిధి అండ్రి అడవుల్లో నక్సల్స్ నక్కినట్లు- నిఘా సమాచారం వచ్చింది. దీంతో జిల్లాల నుంచి సంయుక్త బలగాలు గురువారం ఉదయం నుంచి అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈక్రమంలో ఇరువర్గాల మధ్య భారీ ఎదురుకాల్పులు జరిగాయి. ఈ నేపథ్యంలోనే స్పందించిన అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు.

# బండి సంజయ్‌కు హైకోర్టులో భారీ ఊరట

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుతో స్పందించిన సికింద్రాబాద్ మార్కెట్ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసి, విచారణ అనంతరం ఛార్జ్‌షీట్ కూడా దాఖలు చేశారు. బండి సంజయ్‌పై నమోదైన కేసు హైకోర్టులో విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా బండి సంజయ్ తరఫున న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు. బండి సంజయ్ మత విద్వేషాలను రెచ్చగొట్టారని నిరూపించే ఆధారాలు లేవని న్యాయవాది వాదించారు. ఆధారాలు లేకుండా రాజకీయం చేయడానికి కేసు నమోదయ్యిందని కోర్టుకు వివరించారు. కేవలం రాజకీయ కారణాల రీత్యా ఈ కేసును పెట్టారని, న్యాయపరంగా దీని ఆధారభూతతను పరిశీలించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ వాదనలను పరిశీలించిన హైకోర్టు న్యాయమూర్తి, బండి సంజయ్‌పై నమోదు చేసిన కేసులో తగిన ఆధారాలు లేవని తేల్చారు. ఎలాంటి నేరపూరిత ప్రకటనలు లేకుండా కేసు నమోదు చేయడం సరికాదని కోర్టు వ్యాఖ్యానించింది.అన్ని వాదనలు పరిశీలించిన తర్వాత, బండి సంజయ్‌పై నమోదైన కేసును హైకోర్టు కొట్టివేసింది. తగిన ఆధారాల్లేకుండా నేరపూరిత ఉద్దేశంతో కేసు నమోదు చేయడం సరికాదని కోర్టు స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పుపై బండి సంజయ్ అనుచరులు హర్షం వ్యక్తం చేశారు. ఇది రాజకీయ కక్ష సాధింపుకు నిదర్శనమని, న్యాయం గెలిచిందని బీజేపీ నేతలు పేర్కొన్నారు.

# కోలపల్లి వద్ద రోడ్డు ప్రమాదం

● ఇద్దరు మహిళలు మృతి




**మెదక్, 20(పిసిడబ్ల్యూ న్యూస్):** మెదక్ జిల్లా పెద్దశంకరం పేట మండలం కోలపల్లి వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. కోలపల్లి వద్ద ఆగి ఉన్న పర్యాటకుల బస్సును ఓ డీసీఎం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మహిళలు మృతిచెందగా, మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. అయితే బస్సులో ఉన్నవారు కిందకు దిగడంతో భారీ ప్రాణనష్టం తప్పింది. ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం నుంచి 40 మంది పర్యాటకులు టూరిస్టు బస్సులో తీర్థయాత్ర చేస్తున్నారు. ఈ క్రమంలో షిర్డీ నుంచి శ్రీశైలం వెళ్తున్నారు. అయితే గురువారం తెల్లవారుజామున బస్సు డ్రైవర్ చాయ్ తాగేందుకు కోలపల్లిలో ఓ హోటల్ వద్ద బస్సు నిలిపారు. వెనుకనుంచి వచ్చిన ఓ డీసీఎం.. బస్సుపైకి దూసుకెళ్లింది. దీంతో బస్సు వద్దే నిల్చున్న ఓ మహిళ అక్కడికక్కడే మరణించారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను జోగిపేటలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అయితే చికిత్స పొందుతూ మరో మహిళ చనిపోయారు. మిగిలినవారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. మృతులను నారాయణమ్మ (50), సూరప్పమ్మ (62)గా గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించిన మంత్రి సీతక్క

**మహబూబాబాద్,మార్చి 20(పిసిడబ్ల్యూ న్యూస్):** కొత్తగూడ మండలంలో బాలికల గురుకుల పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ప్రభుత్వం కల్పించిన అవకాశాలను విద్యార్థులు వినియోగించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సీతక్క సూచించారు. వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నట్లు- పేర్కొన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం కొత్తగూడ మండలకేంద్రంలో చలివేంద్రం ప్రారంభించారు. కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

# ఏడాదిలోనే 59వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మాది

(మొదటి పేజీ తరువాయి)

తొలి ఏడాదిలో ఇన్ని ఉద్యోగాలిచ్చిన ప్రభుత్వాలు లేవు. ఉద్యోగాల నియామకాల్లో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఒక మోడల్ గా నిలబడింది. ఒక పట్టుదలతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో పనిచేస్తుంటే, కొందరు సోషల్ మీడియా ద్వారా కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రుణమాఫీ చేసినందుకు రైతులు కోపంగా ఉంటారా. ఉచిత బస్సు సౌకర్యం కల్పించినందుకు మహిళలు కోపంగా ఉన్నారా. స్వయం సహాయక సంఘాల ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలని సంకల్పించినందుకా, మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని వెయ్యి మెగావాట్ల సోలార్ ఉత్పత్తి చేయడానికి ప్రోత్సహిస్తున్నందుకా, 50 లక్షల కుటుంబాలకు 200 లోపు యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించినందుకా. 43 లక్షల మంది ఆడబిడ్డల కోసం రూ. 500 లకే సిలిండర్ ఇస్తున్నందుకా. విద్యార్థినీ విద్యార్థుల కోసం 40 శాతం డైట్, 200 శాతం కాస్మొటిక్ చార్జీలు పెంచినందుకా, అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే 57 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసినందుకా, రోజూ 18 గంటలు పనిచేసినందుకా.. ఎందుకు కోపంగా ఉంటారని వేదిక ద్వారా సూటిగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్ రావు, ఎస్.వేణుగోపాలా చారి, పలువురు ఎమ్మెల్యేలు, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నేటి నుంచి తెలంగాణలో టెన్త్ పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

చేసుకోవచ్చని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,650 సెంటర్లను ఏర్పాటు- చేశారు. మొత్తం 5, 09,403 మంది విద్యార్థులు ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు రాయబోతున్నట్టు- తెలిపారు. కాంపోజిట్ పేపర్లకు పరీక్షరాసేవారికి మాత్రం ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:50 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తామరి తెలిపారు. ఈ ఏడాది తొలిసారిగా పదో తరగతి విద్యార్థులకు 24 పేజీల బుక్‌లెట్‌ను ఇస్తున్నారు. విద్యార్థులు ఆ బుక్‌లెట్‌లోని పేజీల్లోనే ఆన్సర్లు రాయాల్సి ఉంటుంది. అడిషనల్ కావాలంటే కూడా ఇస్తారు. పేపర్లు లీకేజీని అరికట్టేందుకు ప్రశ్నపత్రాలపై మొదటి సారిగా క్యూఆర్ కోడ్‌నుముద్రిస్తున్నారు. అలాగే తొలిసారిగా ఒక్కో పేపర్‌పై ఒక యూనిక్ నంబర్‌ను సైతం ముద్రిస్తున్నారు. ఈ యూనిక్ నంబర్ ప్రశ్నపత్రంలోని అన్ని పేజీలపై ఉంటుంది. ఇక సైన్స్‌లో భౌతికశాస్త్రం, జీవశాస్త్రం పేపర్లకు పరీక్షలను వేర్వేరుగా రెండు రోజుల్లో నిర్వహిస్తారు. ఈ రెండు పరీక్షలను ఉదయం 9:30 నుంచి 11 గంటల వరకే పరీక్ష జరుగుతుంది. గణితం పరీక్ష రోజున గ్రాఫ్ పేపర్ విడిగా ఇస్తారు.సీఎస్‌డీవో గదుల్లో సీసీ కెమెరాల నిఘాలోనే ప్రశ్నపత్రాల బండిల్స్ తెరుస్తారు. పరీక్షలకు సంబంధించి ఏమైనా సమస్యలు, సందేహాలుంటే 040-23230942 అనే ఫోన్ నంబరుకు ఫోన్ చేసి చెప్పాలని, అందుకు ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేశామని అన్నారు.

# అధికారం పోయినా ప్రజల్లో అభిమానం పోలేదు

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ సభలో కేటీ-ఆర్ పాల్గొని ప్రసంగించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మెడికల్ కాలేజీలు, దామరచర్ల విద్యుత్ ప్లాంట్, యాదాద్రి ఆలయంతో పాటు- ఎన్నో ప్రాజెక్టులు నిర్మించాం కదా.. ఎందుకు ఓడిపోయామని ఓ సింగర్‌తో అంటే.. ఆయన ఇలా సమాధానం చెప్పారు. అసూయ అంటే అధికార పార్టీలోకి రాగానే ఎమ్మెల్యేలు కొత్త కారు, కొత్త ఇల్లు కట్టుకున్నాడని ప్రచారం చేశారు. ఇది వరకు అంగి లేకుండా తిరిగినట్టు- ఇవాళ కొంత మంది నాయకులు కొత్త అంగి వేసుకున్నట్టు అసూయ పడ్డారు. మరో వైపు ద్వేషం..ఈ రాష్ట్రాన్ని కుటుంబం కోసం తెచ్చినట్టు.. దొర పాలన అని ప్రజల్లో ద్వేషం నిండే విధంగా అగ్ర నాయకత్వంపై ప్రచారం చేశారు. ఇక ఆశ.. కేసీఆర్ పదివేలు ఇస్తుండు.. నేను పదిహేను వేలు వేస్తా.. ఇద్దరికీ పెన్షన్లు ఇస్తా అని ఆశ పెట్టిండు. ఎతుల వెంకట్ రెడ్డి, కోతుల ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశలు పెట్టి మోసం చేశారు. కాంగ్రెసోడు, బీజేపోడు అభివృద్ధి గురించి మాట్లాడలేదు. మెడికల్ కాలేజీ, ఎస్పీ ఆఫీసు గురించి మాట్లాడలేదు. కొత్త మండలాలు, కొత్త గ్రామ పంచాయతీల గురించి చెప్పలేదు. అసూయ, ద్వేషం, ఆశ నింపి ఓడగొట్టారని కేటీఆర్ గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో భూముల ధరలు పెరిగాయి. దాంతో అందరి సంపద పెరిగింది. టీఆర్ఎస్ సంపద పెరగొద్దు.. కానీ కాంగ్రెస్, బీజేపీ సంపద పెరగాలట. కేసీఆర్ దొర అని యూట్యూబ్‌లో పనికిమాలిన చెత్త మాట్లాడి తిట్టని తిట్లు- తిట్టి విషప్రచారం చేసి అధికారంలోకి వచ్చిండు. ఇవాళ అదే యూట్యూబ్ వాళ్లను గుడ్డలుడదీసి కొడుతాడట. ఆయన కాడికి వస్తే అన్ని గుర్తుకు వస్తున్నాయి. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిండు రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలుగువారి ఆత్మ గౌరవాన్ని దేశానికి చాటింది మొదట ఎన్టీఆర్.. ఆ తరువాత కేసీఆర్ అని తెలిపారు. గులాబీ జెండా లేకపోతే తెలంగాణ రాష్ట్రమే లేదు అని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీగా కూడా సమర్థవంతంగా నిలబడింది.. విజయవంతంగా ఉద్యమం, సమర్థవంతమైన పాలన అందించింది బీఆర్ఎస్ పార్టీ.. తమ పాలన తెలంగాణ రాష్ట్రానికి అవసరం.. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి తరువాత బీఆర్ఎస్ పని అయిపోయిందని మాట్లాడుతున్నారని కేటీఆర్ అన్నారు. అయితే, బీఆర్ఎస్ పార్టీకి పోయింది అధికారమే.. ప్రజల అభిమానం కాదు అని కేటీ-ఆర్ అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తెలంగాణకు ఏనాటికైనా శత్రువే.. బీజేపీ నేతలు సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడరు.. కిషన్ రెడ్డి, బండి సంజయ్ రేవంత్ పై ఈగ వాలకుండా కాపాడుతున్నారని ఆయన ఆరోపించారు. బండెనక బండి కట్టి.. ఏప్రిల్ 27న వరంగల్ సభకు ప్రజలు కదిలి రావాలి.. అసెంబ్లీ లో జగదీష్ రెడ్డి మంట్లడిందాంట్లో తప్పులేదు.. స్పీకర్ కు కులం ఆపాదించడం దురదృష్టకరం.. గడ్డం ప్రసాద్ స్పీకర్ కావాలని బీఆర్ఎస్ పోటీ కూడా పెట్టలేదు.. అసెంబ్లీనీ గాంధీభవన్ తో పోల్చిన ఎంఐఎంపై చర్యలు తీసుకునే దమ్ము కాంగ్రెస్ కు లేదు అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను, జగదీశ్ రెడ్డి పదేండ్లు మంత్రిగా పని చేశాం. ఇక్కడున్న వారిలో చాలా మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు.. ఇలా రకరకాల పదవులు వచ్చాయి. ఇవాళ బీఆర్ఎస్ పార్టీ కొట్లాడుతున్నది మన కోసం కాదు.. ప్రజల కోసం. టీ-ఆర్ఎస్ పుట్టు-క చరిత్రలో అనివార్య పరిస్థితిలో వచ్చింది. ఇవాళ కూడా బీఆర్ఎస్ అధికారం కోరుకోవడం.. తెలంగాణకు చారిత్రక అవసరం. కర్కశ కాంగ్రెస్ పాలన పీడ వదిలించుకోవాలంటే గులాబీ జెండాతోని అయితదని ప్రజలు గుర్తించారని కేటీ-ఆర్ పేర్కొన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాం. ఒక ఫినిక్స్ పక్షిలాగా ఆకాశాన్ని అందుకునే విధంగా అద్భుతంగా తన పోరాట పటిమతో ముందుకు సాగుతదో.. అదే విధంగా ఇవాళ కదం తొక్కి అటు- కాంగ్రెస్‌కు, ఇటు- బీజేపీకి కాళరాత్రులు చూపెడుతున్న మీ అందరికి శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నాం. మేం ఒక్క నిరసనకు పిలుపునిస్తే కేసులు పెట్టినా భయపడకుండా పోరాడుతున్న మీ అందరికీ హృదయపూర్వకంగా మనస్కారం చేస్తున్నా. మీరు గొప్ప పోరాటం చేస్తున్నారు అని కేటీఆర్ ప్రశంసల వర్షం కురిపించారు. సమావేశంలో జగదీశ్ రెడ్డి పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఫోన్‌టాపింగ్ కేసులో ఎఫ్ఐఆర్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో ఫోన్ టాపింగ్ కేసు నమోదు అయ్యింది. రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు పోలీసులు. మాజీ మంత్రి హరీష్‌రావు, మాజీ డీసీప రాధాకిషన్ రావులను నిందితులుగా చేర్చారు. ఈ కేసులో ఇప్పటికే వాదనలు ముగియగా.. ఈరోజు హైకోర్టు తీర్పు వెలువరించింది. ఫోన్ ట్యాపింగ్ కేసును కొట్టివేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు అయిన విషయం తెలిసిందే. పంజాగుట్ట పీఎస్‌లో నమోదైన రెండో ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలంటూ తెలంగాణ హైకోర్టులో హరీష్ రావు, రాధాకిషన్‌రావు వేసిన పిటిషన్‌పై సుదీర్ఘంగా వాదనలు జరిగాయి. ఈ క్రమంలో రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదుపై పంజాగుట్ట పోలీసులు చేసిన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేస్తూ న్యాయస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఎఫ్ఐఆర్‌లో హరీష్‌రావుతో పాటు- రాధాకిషన్‌రావును నిందితులుగా చేర్చారు. ఇప్పటికే ఇరు వాదనలు పూర్తవడంతో తీర్పును వెలువరించింది న్యాయస్థానం. ఇద్దరిపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ తెలంగాణ హైకోర్టు కీలక తీర్పును వెల్లడించింది. అధికారంలో ఉన్న సమయంలో తన ఫోన్‌ను ట్యాప్ చేసి.. తనను ఇబ్బందులకు గురిచేశారని.. వారి వల్ల తనకు ప్రాణహానీ ఉందంటూ రియల్ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ కొంతకాలం క్రితం మీడియాతో మాట్లాడారు. చక్రధర్ ఇచ్చిన సమాచారం, ఆయన ఇచ్చిన ఎవిడెన్స్‌ను ఆధారంగా చేసుకుని పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. కానీ అందులో సరైన ఆధారాలు లేవని హరీష్ రావు తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. హరీష్‌రావు, రాధాకిషన్ వాదనలతో ఏకభవించిన హైకోర్టు.. పంజాగుట్టలో నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ తీర్పు ఇచ్చింది.

# అర్హత ఉన్నవారు భరణం కోరడం తగదు

● భరణం కేసులపై ఢిల్లీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు




**న్యూఢిల్లీ,మార్చి 20(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇటీవల కాలంలో విడాకులు, తప్పుడు కేసులను పేర్కొంటూ భర్తల్ని హింసించే భార్యల కేసులు వెలుగులోకి వస్తున్నాయి. దీంతో పాటు పరిస్థితులకు అనుగుణంగా లేని భరణాన్ని డిమాండ్ చేస్తున్నారు. వీటిపై ఇటీవల సుప్రీంకోర్టుతో పాటు- పలు హైకోర్టులు కీలక వ్యాఖ్యలు చేశాయి. తాజాగా, ఢిల్లీ హైకోర్టు మహిళ దాఖలు చేసిన భరణం పిటిషన్‌పై కామెంట్స్ చేసింది. సంపాదించే సామర్థ్యం ఉన్న, అర్హత కలిగిన మహిళలు తమ భర్తల నుంచి మధ్యంతర భరణాన్ని కోరకూడదని ఢిల్లీ హైకోర్టు పేర్కొంది. గురువారం ఓ కేసులో జస్టిస్ చంద్రధారి సింగ్ మాట్లాడుతూ.. సీఆర్‌పీసీ లోని సెక్షన్ 125(భార్యలు, పిల్లలు, తల్లిదండ్రుల పోష) జీవిత భాగస్వాముల మధ్య సమానత్వాన్ని కొనసాగించడానికి, భార్యలు, పిల్లలు, తల్లిదండ్రులకు రక్షణ కల్పించడానికి ఈ సెక్షన్ ఉద్దేశమని, 'పని చేయకుండా ప్రోత్సహించేందుకు కాదు' అని అన్నారు. దీంతో విడిపోయిన భర్త నుంచి మధ్యంతర భరణాన్ని నిరాకరిస్తూ ట్రయల్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా మహిళ దాఖలు చేసిన పిటిషన్‌ని హైకోర్టు కొట్టివేసింది. ఆస్ట్రేలియా నుంచి మాస్టర్స్ డిగ్రీ, దుబాయ్‌లో పనిచేసిన అనుభవం కలిగిన మహిళ భరణాన్ని డిమాండ్ చేయడాన్ని కోర్టు తప్పుపట్టింది. పిటిషనర్‌గా ఉన్న మహిళలకు ప్రపంచ వ్యవహారాలపై విస్తృత అవగాహన ఉందని, బలమైన విద్య నేపథ్యం ఉందని కోర్టు వ్యాఖ్యానించింది. జీవనోపాధి కోసం భాగస్వాములపై ఆధారపడే మహిళల మాదిరిగా కాకుండా, ఆమె స్వయంగా సంపాదించే అవకాశం ఉందని, భరణంపై ఆధారపడకుండా ఉద్యోగం వెతుక్కోవాలని కోర్టు ఆమెకు సూచించింది.

# రెండు రోజుల పాటు తెలంగాణలో వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

ఈశాన్య తెలంగాణ జిల్లాల్లో శుక్ర, శనివారాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉరుములు, మెరుపులతో పాటు వడగండ్ల వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ద్రోణి ప్రభావంతో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నట్లుగా పేర్కొన్నారు. ద్రోణి ప్రభావం కారణంగా ఉష్ణోగ్రతలు ఒకటి, రెండు డిగ్రీలు తగ్గే అవకాశం ఉందని వివరించారు.తెలంగాణకు వడగండ్ల వాన సూచన : తెలంగాణలో గత కొద్దిరోజులుగా భానుడు ప్రతాపం చూపించగా శుక్ర, శనివారాల్లో మాత్రం ఎండలు కాస్త తగ్గుముఖం పట్టనున్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో రానున్న రెండు రోజులపాటు వర్షాలు కురవనున్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉపరితల ద్రోణి ప్రభావంతో ఈ వర్షాలు కురనున్నాయని, కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వానలు కురుస్తాయని అధికారులు వెల్లడించారు. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొన్నారు. అయితే గత పదిరోజుల నుంచి రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరగగా ఎండ వేడిమికి ప్రజలు అల్లాడిపోయారు. రానున్న రెండు రోజులపాటు ద్రోణి ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశంఉండటంతోఉష్ణోగ్రతలుతగ్గుముఖంపట్టనున్నట్టు వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు.

# కాటారంలో రంజాన్ శోభ: మంత్రి శ్రీధర్ బాబు ఇఫ్తార్ విందులో మైనారిటీల సంక్షేమానికి హామీ"



**భూపాలపల్లి జిల్లా, మార్చి 20(పిసిడబ్ల్యూ న్యూస్):** కాటారం మండల కేంద్రంలోని BLM గార్డెన్‌లో రంజాన్ పండుగను పురస్కరించుకుని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన మంత్రి, వారికి స్వయంగా పండ్లను పంపిణీ చేసి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "అందరూ బాగుండాలి, అందరితో పాటు మనమూ బాగుండాలి" అనే ఆకాంక్షను వ్యక్తం చేశారు.ప్రతిరోజు ఉపవాసం చేస్తూ అల్లాను కొలుస్తున్న మైనారిటీ సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది. బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులు కేటాయించాం. రాబోయే రోజుల్లో మైనారిటీ పేదలకు ఇళ్లు, మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం" అని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు.మంథని నియోజకవర్గంలోని భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాల ప్రజలందరికీ ఆయన రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ యూనియన్ చైర్మన్ అయిత ప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ కారే, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో మంత్రి గారు మాట్లాడుతూ, సర్వమతాల ప్రజలు సోదరభావంతో మెలగాలని, మతసామరస్యం పరిఢవిల్లాలని ఆకాంక్షించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి చేస్తున్న కృషిని, ప్రవేశపెట్టిన పథకాలను వివరించారు.అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న మత పెద్దలు మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన ప్రజల మధ్య సఖ్యత పెరుగుతుందని, అలాగే మైనారిటీ సంక్షేమానికి ప్రభుత్వం చేస్తున్న కృషికి ధన్యవాదాలు తెలిపారు.

# మామిడి పండ్ల మార్కెట్‌ను మంత్రి కొండ సురేఖతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





**హనుమకొండ, మార్చి 20(పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ పరిధిలోని ముసలమ్మకుంట గ్రామ శివారు లో నూతన మామిడిపండ్ల మార్కెట్ ను తెలంగాణ రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రారంభించారు. తొలుత అధికారులు మంత్రి సురేఖని ఎమ్మెల్యే నాగరాజు ను ఘన స్వాగతం పలికారు. మంత్రి సురేఖ, ఎమ్మెల్యే నాగరాజుకు అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం పూజ కార్యక్రమం నిర్వహించారు. తదనంతరం రైతుల దగ్గరి నుంచి తీసుకొని వచ్చిన మామిడి పండ్లను వ్యాపారస్తుల కొనుగోలును ప్రారంభించారు. మామిడి పండ్లను ఎక్కువ ఉత్పత్తి చేస్తున్న పెద్ద ఆసామి నిమ్మానీ శేఖర్ రావుని,మంత్రి సురేఖ, ఎమ్మెల్యే నాగరాజు శాలువాతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. పండ్ల మార్కెట్ వచ్చేవారి కోసం నా సీడీఎఫ్ నిధుల నుంచి మర్గుదొడ్లకు రూ. 10 లక్షల మంజూరు చేస్తానన్నారు. పండ్ల మార్కెట్ అభివృద్ధి కోసం డిపిఆర్ తయారు చేయించి మంత్రుల సహకారంతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డివో చాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ బొమ్మేని రవీందర్ రెడ్డి, పండ్ల మార్కెట్ అధ్యక్షుడు వెల్ది సాంబయ్య స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన – సారయ్య, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ నాయకులు లింగాల నరసింహ రెడ్డి పార్థివా దేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి




**హనుమకొండ, మార్చి 20(పిసిడబ్ల్యూ న్యూస్):** రఘునాథపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగాల నరసింహ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందడంతో.. ఈ విషయం తెలుసుకొని, గురువారం ఇబ్రహీంపూర్ లోని వారి నివాసానికి వెళ్లి వారి పార్థివాదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నరసింహ రెడ్డి లాంటి నాయకున్ని కోల్పోవడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. ఎన్నో ఏళ్లుగా ప్రజలకు సేవ చేస్తూ, గ్రామ అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. వ్యక్తిగతంగా అత్యంత సన్నిహితుడైన నరసింహ రెడ్డి ఈ రోజు మన మధ్య లేకపోవడం బాధాకరమని, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# సామాజిక న్యాయానికి పెద్దపీట వేసిన కాంగ్రెస్

- బిసి బిల్లు,ఎస్సీ వర్గీకరణ బిల్లులను ఆమోదించిన కాంగ్రెస్ కు కృతజ్ఞతలు




**హనుమకొండ, మార్చి 20(పిసిడబ్ల్యూ న్యూస్):** దేశంలోనే మొట్ట మొదటిగా తెలంగాణ రాష్ట్రంలో కుల జనగణన జరిపి బి.సి లకు 42 శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి, సామాజిక న్యాయానికి పెద్దపీట వేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్ అన్నారు. గురువారం వరంగల్ జిల్లా కోర్టులో మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్న న్యాయవాదులు సామాజిక న్యాయానికి కుల జనగణన ఎక్స్‌రే లాంటిదని, సామాజిక న్యాయమే తన జీవిత లక్ష్యమని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు కట్టుబడి, అసెంబ్లీ ఎన్నికల వేళ కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించిన విధంగా స్థానిక సంస్థల్లో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి అసెంబ్లీలో తీర్మానం చేసినందుకు పిసిసి లీగల్ సెల్ అధ్యక్షులు పొన్నం అశోక్ గౌడ్ సూచన మేరకు వరంగల్, హనుమకొండ జిల్లా న్యాయవాదులు కోర్టులోని అంబేద్కర్ హాల్ లో మిఠాయిలు పంచుకొని సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్, హనుమకొండ బార్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి ముద్దసిర్, కాంగ్రెస్ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, రాష్ట్ర కన్వీనర్లు కూనూరు రంజిత్ గౌడ్, పిల్లి కార్తీక్, కందుకూరి రజనీకాంత్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు అంబరీష్ రావు, పులి సత్యనారాయణ, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ లు మాట్లాడారు. స్వాతంత్రం వచ్చి 77 ఏండ్లు దాటినా 60 శాతం పైగానున్న బి.సి జనగణన చేయకోవడం దుర్మార్గమని, అణగారిన వర్గాల దుస్థితిని గుర్తించిన కాంగ్రెస్ పార్టీ బి సి ల కోసం 42 శాతం రిజర్వేషన్ల బిల్లు, ఎస్సి ల కోసం ఎ బి సి వర్గీకరణ బిల్లును ఒకేరోజు అసెంబ్లీలో తీర్మానం చేయడం గొప్ప విషయమని అందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బి.సి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ, పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్, మాజీ ఎంపి మధుయాష్కీ, ఇతర మంత్రులకు తెలంగాణ అణగారిన వర్గ ప్రజలు రుణపడి ఉంటారని వారు అన్నారు. అసెంబ్లీలో బిల్లు తీర్మానంతోనే బి.సి లు ఆగిపోరాదని రిజర్వేషన్ల బిల్లును కేంద్ర ప్రభుత్వం చట్టం చేసే వరకు పోరాటం చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన న్యాయవాదులు బి.సి రిజర్వేషన్లు చట్టం అయ్యే వరకు మరో తెలంగాణ ఉద్యమం లాగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గునిగంటి శ్రీనివాస్, దయాన్ శ్రీనివాస్, కొక్కొండ రమేష్, సిద్దునాయక్, చిర్ర రాజు, రమేష్ నాయక్, సురేష్, ఎగ్గడి సుందర్ రామ్, పల్లె ప్రశాంత్, శ్రీలత, ప్రియాంక, తులసిగారి రాజబాపు, అమృత రావు, దండు మోహన్, హరీష్, చింత నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి, సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

- నియోజకవర్గ అభివృద్ధిపైనే నా ఆలోచన ఎప్పుడు ఉంటుంది
- మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం






**హనుమకొండ, మార్చి 20(పిసిడబ్ల్యూ న్యూస్):** రఘునాథపల్లి మండల కేంద్రం తహసీల్దార్ కార్యాలయంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై రఘునాథపల్లి మండలానికి సంబందించిన 32మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ. 32లక్షల 03వేల 712రూపాయల విలువ గల చెక్కులను అలాగే 40మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు రూ.16లక్షల 74వేల 500 రూపాయల విలువగల చెక్కులను మొత్తం రూ. 48లక్షల 78వేల 212రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కల్యాణ లక్ష్మి దరఖాస్తు లను పెండింగ్ లో ఉంచకుండా వెంటవెంటనే పరిశీలించి త్వరితగతిన దరఖాస్తుదారులకు ప్రభుత్వ ఆర్థిక సహాయం అందే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు నేరుగా ఆర్థిక సహాయం చేరే విధంగా అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. నిన్న అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ వాస్తవానికి దగ్గరగా ఉందని తెలిపారు. రూ. 3లక్షల 04వేల కోట్ల బడ్జెట్ లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6గ్యారెంటీల అమలుకు రూ.56వేల కోట్లను కేటాయించిందని తెలిపారు. నియోజకవర్గానికి మంజూరు అయినా 3,500 ఇందిరమ్మ ఇళ్లతో పాటు అదనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో 1500 ఇల్లు కేటాయిస్తానని హామీ ఇచ్చారని, మొత్తం 5వేల ఇందిరమ్మ ఇల్లు ఉన్నాయని అన్నారు. ఎలాంటి రాజకీయాలకు తావు లేకుండా అత్యంత పారదర్శకంగా నిజమైన లబ్ధిదారులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు కేటాయించనున్నట్లుస్పష్టం చేశారు. రాష్ట్ర బడ్జెట్ లో సాగు నీటి రంగానికి పెద్ద పీట వేస్తూ 23 వేల కోట్ల నిధులు కేటాయించిందని తెలిపారు. ఏడాది లోగ దేవాదుల పెండింగ్ పనులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. వచ్చే వర్షాకాలం లోగ నియోజకవర్గం లోని ప్రతీ గ్రామానికి, ప్రతీ ఎకరానికి సాగు నీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. 16వ తేదీన నిర్వహించిన భారీ బహిరంగ సభను విజవంతం చేసిన నియోజకవర్గ ప్రజలకు, మహిళలకు, రైతులకు, యువతకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. మీరు ఇచ్చిన ఈ ప్రోత్సాహంతో రానున్న రోజులలలో నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని ఎక్కువ నిధులు తీసుకువచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల నాయకులు, లబ్ధిదారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు తీరని అన్యాయం!

- 56 శాతం ఉన్న బీసీలకు 3.6% బడ్జెటా? ఇదెక్కడి సామాజిక న్యాయం..!
- బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్



**హనుమకొండ, మార్చి 20(పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 2025-2026 సంవత్సరానికి ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్లో బీసీలకు తీవ్రమైన అన్యాయం జరిగిందని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఒక ప్రకటనలో ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ. 3,04,965 కోట్ల మొత్తం బడ్జెట్లో 56 శాతం పైగా ఉన్న బీసీలకు కేవలం ముష్టి వేసినట్లు 3.6 శాతం రూ. 11,405 కోట్లు కేటాయించి బీసీలలో అవమానపరిచారని ఆయన మండిపడ్డారు. బీసీలకు కేటాయించిన ఈ బడ్జెట్ బీసీలకు ఏ విధంగా, ఏ మేరకు, ఏ మూలకు సరిపోతాయా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు చెప్పాలని వేణుగోపాల్ గౌడ్ డిమాండ్ చేశారు. బీసీలకు స్థానిక సంస్థల్లో మరియు విద్యా, ఉద్యోగాల్లో 42% రిజర్వేషన్లను కల్పిస్తామని అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదింప చేసిన మీ ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపుల్లో మాత్రం ఎందుకింత వివక్షత చూపుతున్నారని ప్రశ్నించారు. బడ్జెట్లో బీసీలకు ఇంత తక్కువ నిధులు కేటాయించడంలో ఆంతర్యం ఏమిటని, ఇది వివక్షత కాదా..? అని ప్రశ్నించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం ప్రతి సంవత్సరం బీసీలకు రూ. 20 వేల కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని చెప్పి ఇప్పుడు మాట మార్చడం సరికాదన్నారు. బడ్జెట్ ను సవరించైనా సరే రాష్ట్ర జనాభాలో 56% బీసీలకు అదే నిష్పత్తి ప్రకారం బడ్జెట్ పెంచాలని వేణుగోపాల్ గౌడ్ డిమాండ్ చేశారు.

# అమ్మాపురం ప్రభుత్వ పాఠశాలలో వంట సామగ్రి పంపిణీ..



**తొర్రూరు ప్రతినిధి, మార్చి 20, పీసీడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లాతొర్రూరు మండలంలోని అమ్మాపురం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వంట సామగ్రిని మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పాఠశాలకు వంట సామగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసంగిస్తూ మొత్తం మహబూబాబాద్ జిల్లాలోని 557 ప్రభుత్వ పాఠశాలలకు రూ. 75 లక్షల విలువైన వంట సామగ్రిని అందజేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా తొర్రూరు మండలంలోని అమ్మాపురం పాఠశాలలో ఈ సామగ్రిని అందజేసినట్లు పేర్కొన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు త్వరలోనే ఈ వంట సామగ్రిని పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.ఈ చర్యల వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన భోజన సదుపాయం లభిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. గ్రామస్థులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే ను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, పాఠశాల బృందం, మండల పార్టీ నాయకులు, యువజన నాయకులు, గ్రామ పార్టీ నాయకులు, మహిళ నాయకులు,పాల్గొన్నారు..



# ఎమ్మెల్సీ పింగళి శ్రీ పాల్ రెడ్డిని కలిసిన పిఆర్టియూ బయ్యారం మండల అధ్యక్షకార్యదర్శులు




**బయ్యారం, మార్చ్ 20(పిసిడబ్ల్యూ న్యూస్):** నూతనంగా ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలుపొందిన పింగళి శ్రీపాల్ రెడ్డిని బయ్యారం మండల పి ఆర్ టి యు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మోహన్ నాయక్, నీలం శ్రీనివాస్ కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సన్మాన కార్యక్రమంలో వారి తోపాటు ఉపాధ్యాయులు రవి, హనుమ,టీచర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిఆర్ టియూ బయ్యారం మండల అధ్యక్షులు మోహన్ నాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలను ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న పండిట్స్, పి ఈ టి లను అప్గ్రేడ్ చెయ్యాలని కోరిన వెంటనే స్పందించి అప్ గ్రేడ్ చేపిస్తానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని,ఉపాధ్యాయుల ఇతర సమస్యలు కూడా త్వరతగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి




**హనుమకొండ, మార్చి 20(పీసీడబ్ల్యూ న్యూస్):** ధర్మసాగర్ మండలం చిన్న పెండ్యాల గ్రామానికి చెందిన జింక రాజు ఇటీవల మృతి చెందగా.., ఈ విషయం తెలుసుకొని, గురువారం మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వారి నివాసానికి వెళ్లి రాజు చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరమర్శించి ఆర్థిక సహాయాన్ని అందజే శారు. జఫర్ గడ్ మండలం ఏబీ తండా గ్రామానికి చెందిన ఎమ్మెల్యే మిత్రుడు బానోత్ వెంకట్రాం నాయక్ సతీమణి బానోత్ లక్ష్మి మృతి చెందడం తో వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయానికి 65వేలు బహుమానం



**ఖానాపూర్ మర్చి 20(పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపూర్ మండలంలోని బుధరావుపేట గ్రామస్తులు జటంగి గంగ - సోమయ్యలు గ్రామంలోని "శ్రీ భూ నీలా సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలోని"స్వామివారి గర్భగుడి ప్రధాన ద్వారము తలుపులకు రు 65000 ల ఖర్చుతో "ఇత్తడి తోడుగును " చేపించి ఆలయ కమిటీకి అందచేయడం జరిగింది.వీరికి స్వామి వారి కృప ఎల్లవేళలా ఉండాలని కమిటీ తరపున స్వామివారిని కోరుకుంటున్నాము. ఆలయకమిటీ చైర్మన్ మహాలక్ష్మి వెంకటనర్సయ్య,సహాయ కార్యదర్శి చెడిపాక ఉపేందర్, ఆలయ అర్చకులు వేణు స్వామి, కమిటీ సభ్యులు ఓరుగంటి పుల్లయ్య, సొల్లేటి హేమాంబరాచారీ పాల్గొనడం జరిగింది.



## మధురానగర్ గ్రామ తాప మేస్త్రి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక





**గంగాధర, మార్చి 20 (పీసీడబ్ల్యూ న్యూస్ ):** కరీంనగర్ జిల్లా చొప్పదండి గంగాధర మండలంలోని మధురానగర్ గ్రామ తాపీ మేస్త్రీ సెంట్రింగ్ కార్మిక సంఘం లో మధురానగర్ రామాలయం (హనుమాన్ దేవాలయం)లో నూతనముగా బాడీ ఎన్నుకోవడం జరిగింది ఈసందర్భంగా అధ్యక్షులు బక్కశెట్టి గంగయ్య ప్రధాన కార్యదర్శి గుంజి మల్లికార్జున రావు కోశాధికారి బాలలక్ష్మాయ్య, గురవయ్య, ద్యావ యల్లయ్య,ద్యావ మల్లయ్య, కిష్టయ్య, మహేష్, మరియు సంఘ సభ్యుల అధ్యర్యంలో SSC ఎగ్జామ్ రాసే స్టూడెంట్స్ సుమారు 100 మంది పిల్లలకు అరటిపండ్లు పంపిణీ చేసినాము అలాగే సంవత్సరానికి ఒక మేస్త్రి ఒకఎలపర్ చొప్పున స్కూల్ కు,హాస్పిటల్ కు, పోలీస్ స్టేషన్‌కు ఉచితంగా పనిచేసెందుకు నిర్వహించడం జరిగింది.

## కొండగట్టు ఆంజనేయ స్వామి గిరి ప్రదక్షణ రోడ్డును శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం





**గంగాధర, మార్చి 20 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం మల్యాల మండలం కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థాన ఆవరణలో గిరి ప్రదక్షిణ రోడ్ కు అటవీశాఖ అధికారులతో కలిసి శంకుస్థాపన చేసిన గౌరవ చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ శ్రీ మేడిపల్లి సత్యం మరియు కార్యకర్తలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే సైన్స్‌ను పెంపొందించుకోవాలి



**ఖానాపూర్ మర్చి 20,(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ సైనిక్ పాఠశాల, అశోక్ నగర్ లో తెలంగాణ అకాడమిక్స్ ఆఫ్ సైన్సెస్ ఆధ్వర్యంలో "భారతీయ యువతను శాస్త్ర పరిశోధనలో అగ్రకు హామీగా తీర్చిదిద్ది తద్వారా వికసిత భారత్కు తోడ్పాటు" అనే అంశంపై ఒకరోజు శిక్షణ శిబిరం సైనిక్ స్కూల్ డైరెక్టర్ శ్రీనివాస్ స్వామి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో సైనిక పాఠశాల శ్రీనివాస్ స్వామి మాట్లాడుతూ యువతకు చైతన్య పరిచి శాస్త్రీయ దృక్పథం వైపు అడుగులు వేసే విధంగా నిర్వహించే సెమినార్ మా పాఠశాలలో కండక్ట్ చేయడం చాలా ఆనందదాయకమని, ఇది మా పాఠశాల విద్యార్థులు చేసుకున్నటువంటి అదృష్టమని, నిట్ ఆర్టీడి ప్రొఫెసర్ లక్ష్మయ్య సెమినార్ వినే భాగ్యం మా విద్యార్థులకు కలిగినందుకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. వరంగల్ జిల్లా టాస్క్ కోఆర్డినేటర్ జి సుధాకర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి దశ నుండి ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని ఎందుకు ఏమిటి ఎలా అనే ప్రశ్నలకు సమాధానాలు వెతికే దశలో పరిశోధనలు గావించాలన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అనేది పాత నానుడి నేడు చైతన్యంపొందినవిద్యార్థులే రేపటి అసలు సిసలైన పౌరులన్నారు.



## సీఐ సృజన్ రెడ్డిని పరామర్శించిన కాంగ్రెస్ రాష్ట్ర యువ నాయకులు తుమ్మేటి ప్రవీణ్ రెడ్డి





**జమ్మికుంట,మార్చ్20(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ టూ టౌన్ సిఐ కొరిపెల్లి సృజన్ రెడ్డి సోదరుడు మధుసూదన్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా గురువారం రోజున వారి స్వగ్రామమైన నిర్మల్ జిల్లా కేంద్రం శాంతినగర్ వారి నివాసంలో సృజన్ రెడ్డి కుటుంబ సభ్యులను స్వర్గీయ తుమ్మేటి సమ్మిరెడ్డి తనయుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు తుమ్మేటి ప్రవీణ్ రెడ్డి పరామర్శించారు అనంతరం స్వర్గీయ మధుసూదన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపినారు మధుసూదన్ రెడ్డి మృతి చెందడం వారి కుటుంబానికి తీరని లోటు అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు, పుల్యాల వినోద్ కుమార్,బిట్ల రాజు,లాజర్ తదితరులు పాల్గొన్నారు.

## మళ్ళీ మైనారిటీలకు నిరాశ కల్గించిన రాష్ట్ర బడ్జెట్

- వాగ్దానం చేసింది ఏటా 5000 కోట్లు కేటాయింపు 3500 కోట్లా.
- మైనారిటీ సబ్ ప్లాన్ ఏది.
- నిరుద్యోగ యువతకు ఏటా 1000కోట్లు ఇవి.
- సబ్ ప్లాన్‌తో బడ్జెట్ 5000 కోట్లకు పెంచాలి: ఎండి షాదుల్లా



**గంగాధరమార్చ్20(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదని నియోజక వర్గం గంగారం మండలంలోని మధురానగర్ లో తెలంగాణ రాష్ట్ర సంచార ముస్లిం తెగల సంఘం రాష్ట్ర కోశాధికారి ఎండి సాదుల్లా మీడియాతో మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో మైనారిటీ లకు ఇచ్చిన హామీలు మరిచి బడ్జెట్ పెట్టడం మైనారిటీలను మోసాగించడమేనని అన్నారుమైనారిటీ లకు భరోసా ఇస్తున్నట్లు మాటల్లో చెబుతున్న చేతల్లో ఎక్కడ కనిపించడం లేదని గత ఎన్నికల్లో గడ్డుపరిస్తితుల్లో ఉన్న పార్టీ కి అండగా ఉండి అధికారం అందించి పూర్వ వైభవన్ని అందించినది మైనారిటీ లు మైనారిటీ లకు ఇచ్చిన మొదటి హామీ ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల లో కుల గణన చేసి (బీసీ ఈ లకు) విద్య,ఉద్యోగాల్లో, సంక్షేమ పథకాల్లో రిజర్వేషన్లు పెంచుతము అన్నారు.బీసీ రిజర్వేషన్ల బిల్లు లో ముస్లింలను మినహాయించి 42% రిజర్వేషన్లు కల్పించాలనీ తీర్మానం చేశారు.మైనారిటీ లకు ఏటా 4000 కోట్లు బడ్జెట్ కేటాయింపు, మైనారిటీ సబ్ ప్లాన్.సబ్ ప్లాన్ లేకుండా బడ్జెట్ కేటాయింపు మళ్ళీ గతం లో జరుగుతూ వస్తున్న అన్యాయమే మళ్ళీ పునరావృత్తం అవుతుందిఉపాధి లేని ఉపాధి కోల్పోతున్న నిరుద్యోగ పేద మైనారిటీ యువత కు సబ్సిడీ రుణాల కోసం ఏటా 1000 కోట్లు బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చారు ఇప్పటికీ బడ్జెట్ కేటాయించలేదు గతేడాది సబ్ ప్లాన్ లేకుండా3003కోట్ల బడ్జెట్ కేటాయించిన ఎంత ఖర్చు చేసింది తెలియదు నిరుద్యోగ మైనారిటీ యువతకు సబ్సిడీ రుణాల కోసంఇకనైనా పేద మైనారిటీ లకు ఓటు బ్యాంకు లాగా చూడకుండా అభివృద్ధి కోసం గత ఏడాది ఈ ఏడాది కలిపి 2000 బడ్జెట్ కేటాయించాలిఎవరెంత ఉంటే వారికంత భాగస్వామ్యం అని రాహుల్ గాంధీ అంటున్నారు.అందుకు అనుగుణంగానే 54 లక్షలు ఉన్న ఎస్సీలకు 40232 కోట్లు బడ్జెట్.(గత బడ్జెట్ లో 33124కోట్లు)31 లక్షలు ఉన్న %ు% లకు 17169 కోట్ల బడ్జెట్ (గత ఏడాది 17056) కేటాయించారు.42% బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం మంచిదే కానీ రాష్ట్రం లో %ంఎ ర్% ల కంటే కూడా వెనకబడ్డారు అని ఎన్నో కమిటీ లు కమిషన్లు నివేదికలు చెబుతున్నాయి 65 నుండి 70 లక్షల పైన ఉన్న బీసీ ముస్లింలకు 10% రిజర్వేషన్లు 42%తో పాటే ఇచ్చి ఉంటే బాగుండేది కానీ మత ప్రాతిపదికన విభజించి ఇవ్వడం లో మతలబు ఏమిటో అర్థం కావడం లేదన్నారు, బడ్జెట్ లో బీసీ ముస్లింల లెక్కన 35 వేల కోట్ల పైన బడ్జెట్ కేటాయించాలి.కానీ గత ఏడాది 3003 కోట్లు ఈ ఏడాది 3500కోట్లు మాత్రమే సబ్ ప్లాన్ లేకుండా బడ్జెట్ కేటాయింపు కంటితుడుపు చర్యగా చూడాల్సిందేజెండాలు మారుతున్నాయి తప్ప జీవితాలు మారడం లేదు ప్రభుత్వాలు ఓటు బ్యాంకు సమీకరణాలు చూడకుండా అందరికీ సమానంగా అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవాలి అట్టడుగున ఉన్న ప్రజలను గుర్తించి అభివృద్ధి పథకాలు రూపొందించాలి అని సంచార ముస్లిం తెగల సంఘం రాష్ట్ర కోశాధికారి ఎండి షాదుల్లా అన్నారు.

## రాజీవ్ యువ వికాస యోజన పథకం గడువు పొడగించాలి..

- అర్హులైన వారికి నూతన రేషన్ కార్డులు త్వరగా ఇవ్వాలి
- 30 వార్డ్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసరి మధుకర్ రావు



**హుజురాబాద్,మార్చి20(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 17న లాంఛనంగా రాజీవ్ యువ వికాస యోజన పథకంను కాంగ్రెస్ ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించింది. ఈ పథకానికి అర్హులుగా రాష్ట్రంలోని బిసి, మైనార్టీ, ఈబిసి, అలాగే ఎలాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందని ఎస్సీ, ఎస్టీ, ఫార్వర్డ్ క్లాసుల వారికి రాజీవ్ యువ వికాస యోజన పథకానికి అర్హతలను నిర్దేశించింది. ఇందులో రేషన్ కార్డ్, ఆదాయ ధ్రువీకరణ పత్రం, కులం సర్టిఫికెట్, ఆధార్ కార్డ్, స్టడీ సర్టిఫికెట్లను, ఒక ఫోటోను జతపరచాలని సూచించింది.కానీ ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం రెండవ దఫా ప్రజా పాలన కార్యక్రమంలో అర్హులైన వారి నూతన రేషన్ కార్డుల లిస్టును ఎంపిక చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో సంబంధిత అధికారులు ఎంపిక అయిన వారి పేర్లను చదివారు. వీరికి త్వరలో కొత్త రేషన్ కార్డులు అందిస్తామని చెప్పారు. కానీ ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంపిక అయిన వారి కొత్త రేషన్ కార్డులను ఇవ్వలేదు. ఆ తర్వాత మళ్లీ కొత్త రేషన్ కార్డుల ఎంపిక నిరంతర ప్రక్రియని ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం కోరింది. దానితో కొంత మంది రెండవ దఫా ప్రజా పాలనలో కొత్త రేషన్ కార్డు ల ను దరఖాస్తు చేసుకోని వారు తిరిగి మళ్లీ వారు ఆన్ లైన్ లో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. కానీ వారికి ఇప్పటి వరకు ఎలాంటి కొత్త రేషన్ కార్డు ప్రభుత్వం ఇవ్వలేదు. దీంతో కొత్త రేషన్ కార్డుకు అర్హత కలిగిన వారు రాజీవ్ యువ వికాస యోజన పథకానికి వారు దరఖాస్తు చేసుకోలేకపోతున్నారు. ఎందుకంటే వారికి రేషన్ కార్డు లేదు కాబట్టి వారికి త్వరగా కొత్త రేషన్ కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చి వారికి రాజీవ్ యువజన వికాస యోజన పథకానికి అర్హులైనట్లు చేయాలని, తెలంగాణలోని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, అలాగే జిల్లా, రెవెన్యూ డివిజనల్, మండల రెవెన్యూ, అలాగే మున్సిపల్ పరిధిలోని కమిషనర్లను హుజురాబాద్ 30వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసరి మధుకర్ రావు సంబంధిత అధికారులను కోరారు.

## సబ్బండ వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వ ఆమోదం తెలపడం చారిత్రక నిర్ణయం



**గంగాధర , మార్చి 20 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ చౌరస్తాలో ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదిస్తూ తీర్మానం చేయడం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిదర్శనం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్ గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం తెలంగాణ రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్ అన్నారు. బీసీ, ఎస్సీ వర్గాల ప్రజలు ఏళ్ళుగా ఎదురు చూస్తున్న బీసీ రిజర్వేషన్ బిల్లును, ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదించడం చారిత్రక నిర్ణయం అని పేర్కొన్నారు. బీసీ, ఎస్సీ వర్గాలపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అన్నారు. గతం పదేళ్లు రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం బీసీ బిల్లుకు అనుకూలం అంటూనే, అసెంబ్లీలో ఆమోదించకుండా నిర్లక్ష్యం చేసిందని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతిని నాటి ప్రభుత్వం పూర్తిగా విస్మరిచ్చిందని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ, ఎస్సీలకు సంపూర్ణ న్యాయం జరుగుతుందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయిస్తూ, ఎస్సీ వర్గీకరణను ఆమోదిస్తూ అసెంబ్లీలో ఆమోదించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు పురమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య,జాగిరపు శ్రీనివాస్ రెడ్డి,రామిడి రాజిరెడ్డి,దోర్నాల శ్రీనివాసరెడ్డి, వేముల భాస్కర్, ఎస్సి సెల్ అధ్యక్షులు కొలెపాక స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దూలం వీరేశం, దీకొండ మధు, గరిగంటి కరుణాకర్, ముచ్చె శంకర్, తాళ్ల శ్రీనివాస్, పడాల రాజయ్య, గంగాధర సుదర్శన్, నాగేందర్ రెడ్డి, ఆముదాల రోహిత్ రెడ్డి, పెద్దోళ్ల రాజేశం, రామంచ రాజు, ప్రభాకర్, ఆనంద్, కరీం, దోమకొండ మహేష్, పిట్టల మల్లేశం,నగేష్, ప్రభాకర్, శ్రీనివాస్, కోలాపురం లక్ష్మణ్, కుమారస్వామి,అట్లా రాజిరెడ్డి, కముటం శ్రీనివాస్, రొండ్ల అనిల్,మ్యాక వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## తొర్రురులోని హరిపిరాల రోడ్డులో అమృత్ పైప్‌లైన్ పరిశీలించిన ఎమ్మెల్యే





**తోరూర్ ప్రతినిధి,మార్చి 20(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ అభివృద్ధిలో భాగంగా మున్సిపల్ అధికారులతో కలిసి గురువారం పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. హరిపిరాల రోడ్డులో అమృత్ పైప్‌లైన్ పనుల పురోగతిని తనిఖీ చేసి, త్వరితగతిన పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలోని తాగునీటి సమస్య పరిష్కారానికి అమృత్ పైప్‌లైన్ ఎంతో కీలకమని, నిర్దేశిత గడువులోనే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.తొర్రూరు పట్టణంలోని పెద్దచేరువ వద్ద మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం టి యు ఎఫ్ ఐ డి సి నిధుల ద్వారా రూ.5 కోట్లు మంజూరు చేసిందని వారు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసంగిస్తూ పట్టణ అభివృద్ధికి ఇది ఒక ముఖ్యమైన ప్రాజెక్టు, మినీ ట్యాంక్ బండ్ నిర్మాణంతో ప్రజలకు విశ్రాంతి కోసం ఒక అందమైన విహార స్థలం లభిస్తుందని అన్నారు.పర్యాటక అభివృద్ధి, నీటి నిల్వ సామర్థ్యం పెంపు, గ్రీనరీతో కూడిన ఆరోగ్యకరమైన వాతావరణం అందుబాటులోకి వస్తాయి అని పేర్కొన్నారు.ఎమ్మెల్యే గారు పనుల నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, పనులను వేగంగా పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.చెరువు పరిసరాలను అభివృద్ధి చేసి, వాకింగ్ ట్రాక్, లైటింగ్, గ్రీనరీ ఏర్పాటుతో ప్రజలకు సౌకర్యాలను అందుబాటులోకి తేవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, పట్టణ నాయకులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. పట్టణ అభివృద్ధి కోసం మరిన్ని పనులను తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు

## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన చల్మెడ...



**వేములవాడ,మార్చి20(పీసీడబ్ల్యూ న్యూస్):** కోనరావుపేట మండలం ధర్మారం సింగిల్ విండో డైరెక్టర్ పొట్లపల్లి సత్యనారాయణ అమ్మ-నాన్న లైన పొట్లపల్లి రాజేశ్వర్ రావు-వజ్రమ్మ స్మారకార్థం ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్ గురువారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందించడమే కాకుండా యువత ప్రతిభను వెలికి తీసే విధంగా దోహదపడతాయని అన్నారు. క్రీడాకారులను ముందుగా పరిచయం చేసుకొని వారికి టోర్నమెంట్ లో బాగా రాణించాలని తెలిపారు. కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, మండల అధ్యక్షుడు దేవయ్య, సింగిల్ విండో ఛైర్మన్ రామ్మోహన్ రావు, బండ నరసయ్య, మాజీ ఎంపీపీ చంద్రయ్య గౌడ్, సీనియర్ నాయకులు శ్రీకుమార్, గోపు పరశురామ్, అక్కరాజు శ్రీనివాస్, వరుణ్, గంగాధర, వంశి, మల్లేష్, శ్రీనివాస్, రాజు,గోపాలరావు, శివతేజ తదితరులు ఉన్నారు.

# బెజ్జంకి మండలానికి రూ.2 కోట్లు మంజూరు : ఎమ్మెల్యే కవ్వంపల్లి...



**మానకొండూర్,మార్చ్20(పీసీడబ్ల్యూ న్యూస్):** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) కింద బెజ్జంకి మండలంలో సీసీరోడ్లు, డ్రైనేజీల నిర్మాణం కోసం సిద్దపేట జిల్లా నుంచి 2 కోట్ల రూపాయలు మంజూరైనట్టు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. బెజ్జంకికి రూ. 30 లక్షలు, దాచారానికి రూ.30 లక్షలు, గుండారానికి రూ.20 లక్షలు, కల్లెపల్లికి రూ.20 లక్షలు, లక్ష్మీపూర్ కు రూ.20 లక్షలు, రేగులపల్లికి 10 లక్షలు, తోటపల్లికి రూ.0 లక్షలు, వీరాపూర్ కు 10 లక్షలు, దేవక్కపల్లికి 10 లక్షలు, బేగంపేటకు రూ.20లక్షలు, వడ్లూర్ కు 20 లక్షలు మంజూరైనట్టు ఎమ్మెల్యే వివరించారు. **తిమ్మాపూర్ మండలానికి రూ 48.15 లక్షల జడ్పీ నిధులు...**తిమ్మాపూర్ మండలానికి జిల్లా పరిషత్ సాధారణ నిధుల నుంచి 48.16 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. మంజూరయ్యాయి. ఈ మేరకు పరిపాలన అనుమతులు లభించినట్టు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. మండలంలోని రేణికుంట గ్రామంలో ఓపెన్ బావికి 6 లక్షలు, తిమ్మాపూర్ ఎస్సీ కాలనీలో గల బావిలోడ్రిల్లింగ్, పంప్ సెట్ కు లక్షా15వేలు, మహాత్మానగర్ లో గల జ్యోతీబా పూల్ ఆశ్రమ పాఠశాల, కళాశాలలో మంచినీటి కల్పనకు కూ.5 లక్షలు, సాహెబ్ పల్లిలో ఓపెన్ బావిని హెడ్ సర్వీస్ రిజర్వాయర్ (ఓహెచ్ఎస్ఆర్) గా మార్చేందుకు రూ.5 లక్షలు, ఇందిరానగర్ లో అలువాల రాజమల్లవ్వ ఇంటి నుంచి అల్తాఫ్ ఇంటి వరకు పైపు లైన్, పంపుసెట్ల కు రూ.2 లక్షలు, మంచినీటి సరఫరా పథకం పెంపుదల కోసం జూగుండ్లకు లక్ష రూపాయలు, మహాత్మానగర్ కు రూ.3లక్షలు, బోరు వేసి పంపు సెట్ల బిగింపునకు మక్తపల్లికి రూ.2 లక్షలు, నల్లగొండకు లక్షా 20 వేలు, నల్లగొండలోని గంగిరెడ్డురోళ్ల కాలనీలో లక్షా 50వేలు, నర్సింగపూర్ లో పంపుసెట్ కోసం రూ.80వేలు, నేదునూరులోపాత ఎస్సీ కాలనీ నుంచి ఓహెచ్ఎస్ఆర్ వరకు పైపు లైన్ నిర్మాణానికి రూ.4 లక్షలు, కొత్తగా బోరు వేసి పంపు సెట్ బిగింపు కోసం రూ.లక్షా 25 వేలు, నుస్తులాపూర్ లో మజీద్ రాజయ్య ఇంటి నుంచి అలువాల మల్లయ్య ఇంటి వరకు పైపు లైన్ వేయడానికి రూ.2 లక్షలు, అలాగే ఒడ్నాల లక్ష్మిపతి ఇంటి నుండి నోముల అంజయ్య ఇంటి వరకు పైపు లైన్ కు మరో లక్షా 50 వేలు, పోచమ్మగుడి నుంచి నర్సరీ వరకు పైపు లైన్ నిర్మాణానికి లక్ష రూపాయలు, రాంహనుమాన్ నగర్ లో బోర్ బావి తోపాటు పైప్ లైన్ వేసేందుకు రూ.లక్షా 70వేలు, రేణికుంట లో పైపు హౌజ్ నుంచి పండుగ రాజయ్య ఇంటి వరకు పైప్ లైన్ వేయడానికి లక్షా 50వేలు, తిమ్మాపూర్ లో పంపుసెట్, పైపు లైన్ కోసం లక్షా 60 వేలు, వచ్చునూరులో పంపుసెట్, పైపు లైన్ కోసం లక్షా 60వేలు మంజూరయ్యాయి.

# చట్టవ్యతిరేక కార్యకలపాలపై ముందస్తూ సమాచారం సేకరిండమే మీ లక్ష్యం

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్





**హనుమకొండ, మార్చి 20(పిసిడబ్ల్యూ న్యూస్):** చట్టవ్యతిరేక కార్యకలపాలపై ముందస్తూ సమాచారాన్ని సేకరించడం స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది ప్రధాన కర్తవ్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. గురువారం వరంగల్ కమిషనరేట్ స్పెషల్ బ్రాంచ్ విభాగానికి చెందిన అధికారులు, సిబ్బంది పోలీస్ కమిషనర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా పోలీసు అధికారులు నిర్వహిస్తున్న విధుల తీరు తెన్నులపై పోలీస్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడతూ క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించే స్పెషల్ బ్రాంచ్ అధికారులు ఖచ్చితమైన సమాచారాన్ని ఖచ్చితమైన సమయానికి అందజేయాలని, స్థానికంగా ఏం జరుగుతుందో ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించాలని,రౌడీ షీటర్ల ప్రస్తుత స్థితిగతులపై ఆరా తీయడం, భూకబ్జా దారులకు పాల్పడే వారి సమాచారాన్ని సేకరించాలని, అధికారులు క్షేత్ర స్థాయిలో ఎక్కువ సమయాన్ని కేటాయించాలని,భవిష్యత్తులో జరిగే సంఘటనలపై నిఘా వుండాలని. తక్కువ మాట్లాడుతూ ఎక్కువ సమాచారాన్ని సేకరించాలని, పాస్‌పోర్ట్ విచారణ త్వరగా పూర్తి చేయాల్సిన మీ బాధ్యత మీపై వుందని. ముఖ్యంగా నిజాయితీగా పనిచేయాలని, ప్రతిభ కబరిచిన వారికి రివార్డు అందజేయబడుతాయని, వరంగల్ పోలీస్ కమిషనరేట్ కిర్తీ ప్రతిష్టలు స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది పైనే అధారపడి వున్నాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ సమావేశంలో స్పెషల్ బ్రాంచ్ ఏసిపిలు జితేంద్ రెడ్డి, పార్ధసారధి, రాజు, గురుస్వామి,శేకర్, సంజీవ్,చంద్రమోహన్,డి.ఏ.ఓ ఇషాక్‌తో పాటు ఎస్.ఐలు, ఏ.ఎస్.ఐలు, హెడ్‌కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళు పాల్గోన్నారు.

# పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్



**గంగాధర మార్చి 20(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోరేపటి తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్‌శుభాకాంక్షలు తెలిపారు. మంచి ఫలితాలు సాధించాలని కోరుకున్నారు.'పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు. ప్రశాంతంగా పరీక్షలపై దృష్టి సారించండి.మంచి ఫలితాలు సాధించాలి' అని కోరుకుంటున్నట్టు తెలిపారు. తెలంగాణలో పదో తరగతి పరీక్షలు మొదలు కాబోతున్నాయి. ఈనెల 21(శుక్రవారం)వ తేదీ నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 2 వరకు ఈ పరీక్షలు జరగనున్నాయి. పరీక్షలు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరుగుతాయి.ఈ పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 2650 కేంద్రాల ను ఏర్పాటు చేసినట్టు విద్యాశాఖ తెలిపింది.ఈ ఏడాది 5,09,403 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు.

# తొర్రూరు పట్టణంలో వీధి వీధిలో పర్యటించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





**తోరూర్ ప్రతినిధి, మార్చ్ 20(పిసిడబ్ల్యూ న్యూస్):** పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తొర్రూరు పట్టణంలోని పలు వార్డులను మున్సిపల్ అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ పనులను పరిశీలించారు. పనులు పూర్తిగా రోడ్ల వల్ల స్థానిక ప్రజలు పడుతున్న ఇబ్బందులను అర్థం చేసుకుని, వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఎమ్మెల్యే వీధి వీధి తిరుగుతూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. స్థానిక ప్రజలు తాగునీటి సమస్య, డ్రైనేజీ లీకేజీలు, మురుగు కాల్వల నిర్వహణలో లోపాలు తదితర అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత మున్సిపల్ అధికారులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు.ఈ సందర్శన సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణాన్ని అభివృద్ధి చేయటం మా ప్రాధాన్యతే అన్నారు.రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తాం పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాలను వేగంగా అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది అని పనులు నాణ్యతతో సమయానికి పూర్తయ్యేలా అధికారులపై ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు.అసంపూర్తిగా ఉన్న రహదారులు, డ్రైనేజీలు వెంటనే పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి. నాణ్యతా ప్రమాణాలను పాటించి, ప్రజలకు ఇబ్బంది లేకుండా పనులను సమయానికి పూర్తి చేయాలి. పట్టణంలో మురుగు కాల్వలు మళ్లీ పూడిపోకుండా ప్రణాళికాబద్ధంగా శుభ్రపరచాలి.'అని స్పష్టం చేశారు.ఈ పర్యటనతో ప్రజలు తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యే కి తెలియజేయడం వల్ల, త్వరలోనే అభివృద్ధి పనులు వేగంగా సాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల వివరాలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కమిషనర్, మాజీ వార్డు కౌన్సిలర్లు, బ్లాక్ మరియు పట్టణ అధ్యక్షులు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే పర్యటనతో స్థానిక సమస్యలపై అధికారులు చురుగ్గా స్పందించేందుకు సిద్ధమయ్యారు..

# భీమ్ క్రాంతి దినోత్సవ శుభాకాంక్షలు

- చరిత్ర చెప్పని నిజం మహాద్ చెరువు పోరాట

**విజయానికి 98 ఏళ్ళు: సింగూరు పాండు**



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,మార్చి 20,(పిసిడబ్ల్యూ న్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని కూకట్ పల్లి దాయర్ గూడ లోని అంబేత్కర్ పార్కులోభీమ్ క్రాంతి దినోత్సవాన్ని పురస్కరించుకొని స్దనిక డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి మేకల నర్సింగరావు పాల్గొని అంబేద్కర్ మహనీయునికి జ్ఞానమాల వేసి జ్ఞాన జ్యోతిని వెలిగించి బుద్ద వందనం చేసి దేశ ప్రజలందరికి భీమ్ క్రాంతి దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నిత్యమాల కన్వీనర్ సింగూరు పాండు మాట్లాడుతూ దళితుల తాగు నీటి హక్కు కోసం బాబా సాహెబ్ అంబేద్కర్ నాయకత్వంలో మహారాష్ట్ర లోని మహద్ పట్టణంలో 1927 వ సంవత్సరం మార్చి 20 వ తేదీన జరిగిన ఈ పోరాటం దళితుల ఆత్మ గౌరవ పోరాటం దేశ చరిత్రనే తిరగ రాసిందిఈ పోరాటానికి సమర్ధవంతంగా నాయకత్వం వహించడం ద్వారా అప్పటి వరకు మేధావిగా రచయితగా ఆందోళనకారుడుగా వున్న అంబేద్కర్ మహనీయుడు మన దేశ ప్రజల కోసం ఉద్భవించిన గొప్ప ప్రజా నాయకుడిగా పీడిత ప్రజల ఉద్దారకుడిగా ఆవిష్కరించ బడ్డాడు, భారత దేశ చరిత్రలో రెండు ఉద్యమాలు జరిగాయి ఒకటి ఉప్పు సత్యాగ్రహం మరొక్కటి మహద్ చెరువు సత్య గ్రహం కానీ దేశ చరిత్రనే తిరగరాసిన మహద్ చెరువు చరిత్రను కప్పిపెటి కేవలం ఉప్పు సత్యాగ్రహ ఉద్యమనే పుస్తకం లో పాఠ్యాంశంగా చూపిస్తునారు.ఇంకా అడుగడుగునా ఎక్కడో ఒకచోట ఇంకా వివక్ష కొనసాగిస్తూనే ఉన్నారు,మహద్ చెరువు పోరాట విజయానికి 98 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆ విజయం ఇచ్చిన స్ఫూర్తితోనే మరింత ముందుకెళ్లాలని ఈ గొప్ప కార్యక్రమానికిదళితరత్న మద్దెల గిరితో బేగారి నర్సింహా, పోతురాజు రమేష్, రాజేష్ పాశ్వాన్, రాములు మరియూ పాల్గొన్నా ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలపుకుంటూ అశ్పృశ్యత, అణచి వేతల వ్యతిరేక పోరాటాలు వర్ధిల్లాలి.

# చేనేతకు ఇచ్చిన హామీలను విస్మరించిన ప్రభుత్వం!

**- రాష్ట్ర బడ్జెట్లో తీరని అన్యాయం పునః సమీక్షించి కనీసం ఒక వెయ్యి కోట్లు కేటాయించాలి - తెలంగాణ చేనేత కార్మిక సంఘం డిమాండ్**





**హనుమకొండ, మార్చి 20(పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్లో చేనేత రంగాన్ని విస్మరించి తీరని అన్యాయం చేసిందని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు, ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మినరసయ్య ఒక ప్రకటనలో తెలిపారు. చేనేతను ఆదుకుంటామని ప్రచార ఆర్భాటమే తప్ప అందుకు అనుగుణంగా చర్యలు ఏమాత్రం లేవన్నారు. చేనేతకు మరియు జౌళి (టెక్స్టైల్ )శాఖకు కలిపి రూ. 370 కోట్లు కేటాయిస్తున్నట్లు చెప్పినా అందులో పవర్లూమ్ కు రూ. 237.46కోట్లు, చేనేత, పవర్ లూం కలిపి రూ. 102-54 కోట్లు , నేతన్న బీమాకు రూ. 15 కోట్లు, రాష్ట్ర, జిల్లా కార్యాలయాల నిర్వహణకు రూ.35. 83 కోట్లు ప్రతిపాదించారు. వాస్తవంగా చూస్తే ప్రత్యేకంగా చేనేత అభివృద్ధికికార్మికులసంక్షేమాని కేటాయించింది ఏమీ లేదన్నారు. స్వయం సహాయక మహిళాసంఘాలలోని రూ. 65 లక్షల మందికి నాణ్యమైన రెండు చీరలు నేయించి ఇస్తామన్న హామీ నెరవేర్చేందుకు నిధులు కేటాయించ నందున అటు మహిళలను ఇటు నేతన్నలను దగా చేయడమేనన్నారు. చేనేత పరిశ్రమ తీవ్ర సంక్షోభంలో కూరుకపోయి చేనేత కార్మికులు ఆత్మహత్యలపాలవుతుంటేఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వం పై లేదా అని వారు ప్రశ్నించారు . చేనేత కార్మికులకు పని కల్పించేందుకు, సంక్షేమానికి , అభివృద్ధికిఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి టెక్స్టైల్ రంగంతో సంబంధం లేకుండా ప్రత్యేకంగా చేనేతకు కనీసం రూ. 1000 కోట్ల రూపాయలు కేటాయించాలని వెంకట్రాములు , లక్ష్మి నరసయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిచో రాష్ట్రవ్యాప్తంగా చేనేత కార్మికుల పోరాటాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# రంజాన్ గోడ పత్రికను ఆవిష్కరించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హనుమకొండ, మార్చి 20(పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయం నందు వర్ధన్నపేట మండల పరిధిలోని కట్రాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సమక్షంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసే గోడ పత్రిక ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు ఆలయ చైర్మన్ కమ్మాగోని ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ చోటే, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు తుల్ల రవి, కాజీపేట మండల అధ్యక్షులు సారంపల్లి శ్రీనివాస్, వర్ధన్నపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రకాష్, రాజు యాదవ్, తీగల సునీత గౌడ్, రషీద్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రఖ్యాత వజ్రాయన బౌద్ధ మందిరానికి భేటీ





**భూటాన్, మార్చి 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా (బి.ఎస్.ఐ) తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఐదవ రోజు పర్యటనలో భూటాన్ పారో సిటీలోని 3.120 మీటర్లు ఎత్తుగల "టైగర్స్ నెస్ట్ మోనెస్ట్రీ" కి భేటీ ఇచ్చారు. ఇది పవిత్ర వజ్రాయణ బౌద్ధానికి చెందినదిగా గైడ్ తెల్పారు. తదుపరి దగ్గర్లో ఉన్న మరో అతి పురాతన "ఖిచ్చు టెంపుల్" 7వ శతాబ్దంలో టిబెట్ దేశానికి చెందిన తొలి బుద్ధిష్ట్ రాజు సోన్గ సేన్ జింపో గారు హిమాలయ రాక్షసుడి శరీరంపై ఒకే రోజుల్లో 108 టెంపుల్స్ కట్టినట్లు, అందులో ఇది ఒకటని, తమకు ఇది పవిత్రమైన కట్టడాల్లో వినూత్నమైనదిగా ఆమె తెల్పారు. అనంతరం మధ్యాహ్నం తమ బిఎస్ఐ సోదర సంస్థల ఆధ్వర్యంలో జరిగిన అంత్జాతీయ సమ్మేళనం "20మార్చి ది ఇంటర్నేషల్ డే ఆఫ్ హెప్పినెస్" లో తమ టీం పాల్గొన్నారు. అయితే విశాలమైన బౌద్ధ ధమ్మంలో ఉన్న పలు శాఖల్లోని "వజ్రాయణం" ఒకటిది. ఇందులో ఆత్మలు, పునర్జన్మ, మంత్రాలు తంత్రాలు, పూజలు పునస్కారాలు అనేవి ఉంటాయి. ఈ అహేతుకమైన అంశాల్ని ఇండియాలోని అంబేడ్కరైట్ నవయాన బౌద్ధం అసల్కే స్వీకరించదు. హేతుబద్ధత తర్కబద్ధతతో కూడిన "బుద్దుడు మరియు ఆయన ధమ్మం" అనే గొప్ప గ్రంథాన్ని బాబాసాహెబ్ అంబేడ్కర్ భారతీయుల కోసం రాసి అందించారు. ఇదే సమస్త బుద్ధిస్టు లకు అసలైన విముక్తి మహా గ్రంథమని తెలుగు పర్యాటకుల అభిప్రాయం.

# కౌన్సిల్ హాల్‌లో అండర్ డ్రైనేజీ, త్రాగునీటి సమస్యలపై సమావేశం

**హనుమకొండ, మార్చి 20(పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్స్ హాల్ నందు KUDA కూడా ఆధ్వర్యంలో వచ్చే వర్షాకాలం నాటికి వరంగల్ అండర్ డ్రైనేజీ పనుల పూర్తి త్రాగు నీటి సమస్యల మీద అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామి రెడ్డి, వరంగల్, హనుమకొండ కలెక్టర్లతో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అనంతరం భద్రకాళి చెరువు పూడికతీత పనులను వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె అర్.నాగరాజు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. చెరువు పూడికతీత పనుల వివరాలను కలెక్టర్, అధికారులు మంత్రి సురేఖ కి ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజుకి వివరించారు.



# మోడల్ స్కూల్ ముల్కనూరులో వరల్డ్ స్పారో డే నిర్వహణ




**కరీంనగర్ జిల్లా ప్రతినిథి, మార్చి 20(పీసీడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ జిల్లా: చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూరు మోడల్ స్కూల్ లో ప్రపంచ పిచ్చుకల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు డ్రాయింగ్ కాంపిటీషన్, పోస్టర్ మేకింగ్,వక్తృత్వ పోటీలు నిర్వహించడం జరిగింది. సైన్సు ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు పిచ్చుకల సంఖ్య గణనీయంగా తగ్గిపోవడానికి గల కారణాలను వివరించారు. ప్రకృతిలోని ప్రతి జీవి యొక్క ఆవశ్యకతను తెలియపరుస్తూ ఒక జీవి మరొక జీవి పై ఆధారపడవలసి ఉంటుందని ఆహార సమతుల్యత నియమాన్ని గూర్చి వివరించారు. ఈ వేసవికాలంలో మూగజీవాలన్నింటినీ కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని అందుకు గాను విద్యార్థులందరూ తమ ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు మరియు ఆహార పదార్థాలను పక్షుల కోసం ఉంచవలసిందిగా కోరారు. విద్యార్థులు వివిధ రకాల పక్షుల యొక్క గూళ్లను సేకరించి, పిచ్చుకలకు. మరియు పక్షులకు అవసరమైన వాటర్ ఫీడర్ లను తయారుచేసి ప్రదర్శించారు. విద్యార్థులు వేసిన నాటకాలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులందరినీ ఆలోచింపజేసే విధంగా ఉన్నాయి..వివిధ కాంపిటీషన్ లలో గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ బహుమతులను అందజేశారు.

# తాను మరణించినా నేత్రాలు సజీవం...





**కరీంనగర్ జిల్లా ప్రతినిథి, మార్చి 20(పీసీడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామానికి చెందిన కిన్నెర మల్లయ్య (56) బుధవారం రాత్రి మానకొండూర్ మండలం శంశాబాద్ వద్ద జరిగిన రోడ్ ప్రమాదం లో మృతి చెందారు.కుటుంబ సభ్యుల అంగీకారం మేరకు మృతుని నేత్రాలను ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి కి దానం చేసారు.తన తండ్రి చనిపోయినా మరొకరి జీవితానికి నేత్రాలు ఉపయోగపడాలనే ఆశయం తో తన తండ్రి నేత్రాలను దానం చేసినట్లు మల్లయ్య కొడుకు అనిల్ పేర్కొన్నారు. అనిల్ చేసిన ఈ గొప్ప కార్యక్రమం అవయవ దానం స్ఫూర్తి ని కలిగిస్తుందని గ్రామస్తులు అభినందించారు.గురువారం జరిగిన అంత్యక్రియల గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.ప్రస్తుతం అనిల్ బీజేపీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గా వ్యవహరిస్తున్నారు.

# 11వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు....

**కరీంనగర్ జిల్లా ప్రతినిథి, మార్చి 20(పీసీడబ్ల్యు న్యూస్):** తిమ్మాపూర్ మహనీయుల విగ్రహాల ముసుగులు తొలగించాలని డిమాండ్ చేస్తూ తిమ్మాపూర్ పొలిటికల్ జేఏసి ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి 11 రోజులకు చేరుకున్నట్లు జేఏసి కన్వీనర్ లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ వంతడుపుల సంపత్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ బాధ్యత తీసుకొని విగ్రహాలు ఆవిష్కరణ కృషి చేయాలని డిమాండ్ చేసినారు.స్పష్టమైన హామీ వచ్చేవరకు దీక్షలు కొనసాగుతాయని తెలిపారు. మహనీయుల విగ్రహాలపై ఉన్నటువంటి ముసుగులను తొలగించాలనే లక్ష్యం తో కొనసాగుతున్న జేఏసి కార్యక్రమాలలో ప్రతీ ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.11 వ రోజు దీక్షల్లో జేఏసీ సభ్యులు మాతంగి శంకర్,దుండ్ర రాజయ్య, కనకం రాములు,పాశం అశోక్ రెడ్డి,మాజీ సర్పంచ్ వడ్లూరి శంకర్,మాజీ ఎపటసి కనకం కొమురయ్య,సంగుపట్ల మలేషం,పార్నంది జలపతి, కోయడ మురళి,ఖమ్మం కృష్ణ,ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు అలువాల సంపత్, అనిల్,కొమ్ము సంపత్,తాళ్ల పల్లి నందకిషోర్,మేకల సునీల్,అవునూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.




# అభివృద్ధి,ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- రోడ్లు,ఇతర మౌళిక రంగాలను అభివృద్ధి పరుస్తాం
- ఏజెన్సీలోని మారుమూల గిరిజన ప్రాంతాల అభివృద్ధి సహకరిస్తాం
- పాకాల చెరువు నీరు బయ్యారం పెద్ద చెరువుకు అందించేందుకు కృషి చేస్తా
- గార్ల,బయ్యారం మండలాలకు రెండు పంటలకు,సాగు తాగు నీరు అందిస్తాం
- మంత్రి దనసరి అనసూయ (సీతక్క)







**బయ్యారం, మార్చ్ 20(పిసిడబ్ల్యూ న్యూస్):** గురువారం మండలంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, సొసైటీ చైర్మన్ మూలా మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాలలో రాష్ట్ర పంచాయత్ రాజ్ శాఖ మంత్రి సీతక్క పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతు రాష్ట్ర అభివృద్ధిలో రేవంత్ సర్కార్ ముందుందని అన్నారు. మండలంలోని లక్ష్మీనరసిపురం నుండి గౌరారం వెళ్లే రహదారిపై వట్టే వాగుపై బ్రిడ్జి, రోడ్డు నిర్మాణ పనులకు రూ.3 కోట్ల నిధులు మంజూరు చేసి పనులకు శిలాఫలకం ఆవిష్కరణ చేశారు.గౌరారం నుండి వినోభనగరం,గురిమెల్ల వెళ్లే బీటి రహదారి నిర్మాణానికి రూ.1కోటి 80 లక్షల నిధులతో భూమి పూజ చేశారు.మండల కేంద్రంలోని దామర చెరువు నుండి కోటగడ్డ కు వెళ్లే ఆర్ అండ్ బి రహదారికి రూ.3కోట్ల 10లక్షల వ్యయంతో పనులు పూర్తయి బీటి రోడ్డు ప్రారంభోత్సవం గావించారు. బయ్యారం నుండి మొట్ల తిమ్మాపురం వెళ్లే రహదారిపై వట్టేవాగుపై బ్రిడ్జి నిర్మాణానికి రూ.2 కోట్ల నిధులతో పనులు పూర్తి చేసి బ్రిడ్జి ప్రారంభోత్సవం గావించారు.మండలంలో సుమారుగా రూ.10 కోట్ల నిధులు వెచ్చించి పనులకు ప్రారంభోత్సవాలు,శిలాఫలాలను ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ బయ్యారం మండలం పూర్తిగా ఏజెన్సీ మండలం రెండు పంటలు పండితేనే కుటుంబాలు,ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారని ఇక్కడ ఒకటే పంట పండటంతో ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య తో పాకాల చెరువు నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పంది పంపులవాగులో పంపు చేసి ఆ నీరు బయ్యారం చెరువుకు రప్పించి మండలాన్ని సస్యశ్యామలం చేయవచ్చని,రెండు పంటలు పండే విధంగా ఇక్కడి ప్రాంత ప్రజల అభివృద్ధికి కృషి చేస్తూ నా ములుగు నియోజకవర్గంతో పాటు ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు.ఏజెన్సీ గ్రామాలకు రేవంత్ సర్కార్ ఐటిడిఎ నిధులు రూ.17వేల కోట్లు వెచ్చించిందని,ఆ నిధులతో ఈ ప్రాంత రోడ్లు,రవాణా సౌకర్యాలు, ఉపాధి కల్పన తో ఈ ప్రాంతంను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. బడుగు,బలహీన వర్గాల వారికి ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా కృషి చేస్తామని ఎవరు కూడా అధైర్య పడవద్దని వెనకా, ముందు పథకాలు అందరికీ వస్తాయని తెలిపారు.ఓసి వర్గాలలో కూడా కూలి పనులకు వెళ్లే కటిక పేదవారు ఉన్నారని, వారికి కూడా ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు.అదే విధంగా మన గిరిజన ప్రాంతాలకు ఐటిడిఏ ల ద్వారా అత్యధిక నిధులు, ఇండ్లు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ని కోరడంతో అదనపు ఇండ్లు ఇవ్వడానికి ఒప్పుకోవడం జరిగిందని, రాబోయే కాలంలో ప్రతి పేదవాడికి ఇండ్లు వస్తాయని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పిల్లలకు ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం 57వేల ఉద్యోగాలు ఇచ్చిందని,ఇంకా ఉద్యోగాలు రానటువంటి డిగ్రీ,ఇంటర్ చదివిన విద్యార్థులకు రాజీవ్ వికాసం ద్వారా నాలుగు లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని,అర్హులు అందరూ దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వం తరఫున సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఏజెన్సీలోని పోడు రైతులకు త్రీఫేస్ కరెంటు అందే విధంగా కృషి చేస్తామని, దానికి తోడు సోలార్ విద్యుత్,పంపు సెట్లను ప్రతి పోడు సాగు రైతులకు అందించే విధంగా తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మండలంలోని తిమ్మాపురం గ్రామానికి నాకు విడదీయరాని సంబంధం ఉందని,రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ శంకుస్థాపనలకు వచ్చి ప్రజా సమస్యలను తెలుసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,జిల్లా ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకన్,ఆర్డిఓ కృష్ణవేణి, డిపిఆర్ఓ రాజేంద్ర ప్రసాద్,డిఎస్పీ తిరుపతిరావు, తహశీల్దార్ బి.విజయ, ఎంపీడీవో విజయలక్ష్మి, ఐటిడిఏ డిఇ చందర్,ఏఈ శ్రీనివాస్,ఆర్ అండ్ బి డిఇ,ఏఇ,పంచాయతీ రాజ్ శాఖ ఈఇ,డిఇ,ఏఇ,సీఐ రవి కుమార్, ఎస్ఐ తిరుపతి, తిరుమల ప్రభాకర్ రెడ్డి,సూరం సుధాకర్ రెడ్డి, వెంకటపతి, వేల్పుల శ్రీనివాస్, నర్సయ్య, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అవినీతిని ప్రశ్నించినందుకు పెద్దలింగాపూర్ కాల్వ పనులపై నిలదీసినందుకు నా మీద దాడులా?

- ప్రజపాలనలో ప్రశ్నిస్తే నేరమా.?





**మానకొండూర్,మార్చి20(పీసీడబ్ల్యూ న్యూస్):** ఫేస్ బుక్ లో వాట్సఫ్ లో స్టేటస్ లలో ప్రశ్నించిన కార్యకర్తల పై నాయకుల పై పోలీస్టేషన్ కేసులు నమోదు చేయడం ఎంతవరకు సమంజసంఈరోజు మానకొండూర్ లో మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్, బీఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు తోట ఆగన్న, కరీంనగర్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణ,మాజీ ప్రతినిధులు, %దీ=వా% పార్టీ కుటుంబ సభ్యులతో.ఈ రోజు పత్రికా మీడియా మిత్రులు సమావేశంలో మాట్లాడుతూ నిన్న గుండారం లోని నా ఇంటి పై కవ్వంపెల్లి సత్యనారాయణ తన అనుచరులతో నాపై దాడి, ఇల్లు ముట్టడి కార్యక్రమం పెట్టుకున్నాడు ఈ ప్రజపాలనలో ప్రశ్నిస్తే దాడులా చేస్తారా అని అన్నారు. నాపై ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన నేను నిరంతరం ప్రజల గొంతుకైనా మీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ఉంటానని అన్నారు. నేను ప్రజల తరుపున ప్రశ్నిస్తే నీ కాంగ్రెస్ గూ%శీ%డాలతో నన్ను చంపించే కుట్ర చేస్తావా అని అన్నారు. మానకొండూర్ నియోజకవర్గ ప్రజలే వాళ్ళ తరుపున ప్రశ్నించే ప్రతినిధిగా నాకు అవకాశం కల్పించారని అన్నారు.మీ కాంగ్రెస్ పప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ ల మీద, అబద్ధపు 420 హామీల మీద ప్రశ్నించిన నాయకుల మీద ప్రతీ పోలీసు స్టేషన్ లో కేసులు, వేధింపులు. చేయడం చాలా బాదకరం అన్నారు.గత 15నెలల నుండి గన్నేరువరం డబుల్ రోడ్డు పనులు ఎందుకు పూర్తవ్వట్లేదని ,15నెలల నుండి ఏం అభివృద్ధి చేసినవు? అని ప్రశ్నిస్తున్న అన్నారు. నిన్న అసెంబ్లీ లో మొత్తం అబద్దాలు చెప్పినవని మానకొండూర్ నియోజకవర్గం లో నేను అభివృద్ధి చేయలేదు అని చెప్తున్నావు కదా నేను చేసిన అభివృద్ధి ఆనవాళ్లు ఏ గ్రామానికి వెళ్లిన ఉంటాయని అన్నారు. నా హయాంలో అనంతగిరి అన్నపూర్ణ ప్రాజెక్ట్ ,మిడ్ మానేరు,రంగనాయక సాగర్,తోటపెల్లి ఆన్ లైన్ రిజర్వాయర్,25సబ్ స్టేషన్లు, డబల్ రోడ్లు, సిసి రోడ్లు, డబల్ బెడ్రూమ్ లు, మహిళా సంఘ భవనాలు, అంబేద్కర్ సంఘ భవనాలు,బ్రిడీలు,అన్ని కుల సంఘ భవనాలు,రైతు వేదికలు,వైకుంట థామాలు నిర్మించడం జరిగిందని నీవు ఏ గ్రామానికి నేను చెప్పినవి అన్ని దర్శనమిస్తాయి అన్నారు. చివరికి నువ్వు ఉంటున్న %మీూా% క్యాంపు ఆఫీస్ కూడా మేం కట్టిందే అని గుర్తుంచుకోగలరని అన్నారు.మీరు ఈ పద్దతి ఇలాగే కొనసాగిస్తే ప్రజా క్షేత్రంలో ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. ఇల్లంతకుంట మండలం పెద్దలింగపూర్ కాల్వ పనుల కోసం 3.19కోట్ల తో %దీ=వా% హయాంలోనే అంచనా వేసి సాంక్షన్ ఇవ్వడం జరిగింది. అక్కడ కొంత భూమి ఫారెస్ట్ ల్యాండ్ కింద ఉంటే దాన్ని తీసివేయడం జరిగిందని అన్నారు. ఇద్దరు రైతులకు ల్యాండ్ అక్విషన్ లో డబ్బులు ఆగిపోయినాయి అలాగే కొంతమంది రైతులకు చెట్ల కోసం డబ్బులు రావాల్సి ఉంటే అప్పటి ప్రభుత్వం దృష్టికి గౌరవ మంత్రి %ఖు=% దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఇంతలో ఎన్నికల కోడ్ రావడంతో పనులు ఆగిపోయినాయని అన్నారు. అప్పటి మేము చేసిన పనులవల్లనే నేడు బతుకమ్మ చెరువులోకి నీళ్లు వచ్చి మత్తడి దూకుతుందని అన్నారు. అనంతరం మానకొండూర్ గ్రామంలో అంభేద్కర్ విగ్రహానికి పూల వేసి కవ్వంపెల్లి సత్యనారయణకి మంచి బుద్ధి ప్రసాదించాలని వినతి పత్రం అందజేశారు.

# తెలంగాణ యువతకు రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా భారీ ఆర్థిక సహాయం!"



**భూపాలపల్లి , మార్చ్ 20 (పిసిడబ్ల్యూన్యూస్):** భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ బొమ్మ సెంటర్ వద్ద యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్ ఆధ్వర్యంలో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించినందుకుగాను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా బట్టు కరుణాకర్ మాట్లాడుతూ, "రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోంది. ఇది రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుద్యోగ యువతకు ఎంతో ఉపయోగపడుతుంది. సొంత వ్యాపారాలు చేసుకునే అవకాశాన్ని కల్పించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి యువజన కాంగ్రెస్, రాష్ట్ర యువత తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం" అన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు బడితల ప్రసాద్, అఖిల్, అజయ్, రాజు, తిలక్, ప్రేమ్, తరుణ్, నాగరాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కామన్ డైట్ మెనూ ఖచ్చితంగా అమలు చేయాలి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ జిల్లా ప్రతినిథి, మార్చి20(పీసీడబ్ల్యు న్యూస్):** హాస్టల్లో విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కామన్ డైట్ మెనూ ప్రకారమే నాణ్యమైన పోషకాహారం అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. హుజురాబాద్ మండలం బోర్నపల్లిలో గల మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలను కలెక్టర్ పమేలా సత్పతి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్లో వసతులను, సౌకర్యాలను పరిశీలించారు. వంటగదిని, సరుకుల స్టోరేజీ గదిని తనిఖీ చేశారు. వంట గదిలో శుభ్రత పాటించాలని, పరిశు భ్రత, నాణ్యతతో భోజనం తయారు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కామన్ డైట్ మెనూ ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. నిర్దేశించిన కంపెనీలకు చెందిన స్టాక్ ను మాత్రమే వినియోగించాలని తెలిపారు. భోజనం రుచి, నాణ్యతను గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు ఏ సమయానికి ఏయే ఆహారం ఇస్తున్నారని విద్యార్థులను అడిగారు. కామన్ డైట్ మెనూ ద్వారా ప్రభుత్వం అన్ని రకాల పోషకాహారంతో కూడిన ఆహారాన్ని అందజేస్తున్నదని తెలిపారు. అద్దె భవనంలో కొనసాగుతున్న ఈ పాఠశాలను పక్కా భవనంలోకి మార్చే విషయాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ప్రిన్సిపల్ రాణి పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షల ఏర్పాట్లు పూర్తి: మండల విద్యాధికారి కే. రామయ్య

**కరీంనగర్ జిల్లా ప్రతినిథి, మార్చి 20(పీసీడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ జిల్లా: రేపటినుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్ష నిర్వాహణ కొరకు గన్నేరువరం మండలంలో ఏర్పాట్లు పూర్తయ్యాయని మండల విద్యాధికారి కె. రామయ్య తెలిపారు. మండలంలో మూడు ప్రభుత్వ పాఠశాలల రెండు ప్రైవేటు పాఠశాలల 214 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. అందులో 78 మంది బాలురు 136 మంది బాలికలు ఉన్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణ సజావుగా జరగడానికి కావలసిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులను కల్పించమని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి ద్వారా చీఫ్ సూపర్డెంట్ గా మహేశ్వర్, డిపార్ట్మెంటల్ అధికారిగా శ్రీనివాస్,సెట్టింగ్ స్క్వాడ్ గా రఫ్ మరియు 13 మంది ఉపాధ్యాయులు ఇన్విజిలేటర్ల గా నియామకం కాబడ్డారని తెలిపారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు వేసవికాలం దృష్ట్యా చల్లని త్రాగునీరు అందుబాటులో ఉంచుతామని అదేవిధంగా ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తినట్లయితే త్వరగా వైద్య సౌకర్యం అందించే విధంగా పరీక్ష కేంద్రంలో వైద్య శాఖ తరపున ఏఎన్ఎం లను కూడా అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. అలాగే శాంతిభద్రతల విషయంలో



పోలీస్ శాఖతో సమన్వయం చేసుకొని ఇబ్బందులు రాకుండా చూస్తామని అన్నారు. పరీక్ష కేంద్రానికి విధి నిర్వహణ చేసే ఇన్విజిలేటర్ల విధులను సరైన విధంగా నిర్వర్తించాలని సూచించారు. ఇన్విజిలేటర్ల ఎవరు కూడా చెరవాణులను తీసుకురావద్దని ఆదేశించారు. పరీక్ష కేంద్రంలో స్నేహపూరిత వాతావరణంలో విద్యార్థులకు ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్ష రాసే విధంగా ఇన్విజిలేషన్ చేయాలని తెలిపినారు. అదే సమయంలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ విద్యార్థులు చేయకుండా చూడాలని అలాంటి విద్యార్థుల పట్ల కఠినంగా వ్యవహరించాలని ఇన్విజిలేటర్ లకు మార్గ నిర్దేశం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రం పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఆ విధంగా పోలీస్ శాఖ వారు సహకరించాలని అదేవిధంగా గన్నేరువరం మండలంలోని ప్రజా ప్రతినిధులు ప్రజలు సహకరించాలని కోరినారు. పరీక్ష కేంద్రం దగ్గర లో ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని వారికి సూచించినట్లుగా మండల విద్యాధికారి తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థులు ఎలాంటి తప్పుడు విధానంలో పోకుండా పరీక్ష కేంద్రంలో నిబంధనల ప్రకారం గా పరీక్షలు రాయాలని సూచించారు. విద్యార్థులకు ఈసారి 24 పేజీలతో కూడిన బుక్ లెటర్ ఇవ్వబడుతున్నారాయని తెలిపారు. విద్యార్థులు పరీక్ష కేంద్రం కు గంట ముందు రావాలని సూచించారు. వారి యొక్క భవిష్యత్తును నిర్ణయించే ఈ పరీక్షలను మంచిగా రాసి ఉత్తమ ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి మండలాన్ని జిల్లాలో మొదటి స్థానంలో నిలిపి జిల్లాకే గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షిస్తున్నట్లుగా మండల విద్యాధికారి కే.రామయ్య తెలిపినారు. ఈ సమావేశంలో చీఫ్ సూపర్డెంట్ మహేశ్వర్, డిపార్ట్మెంట్ ఆఫీసర్ శ్రీనివాస్, సెట్టింగ్ స్క్వాడ్ రఫ్ తో పాటుగా ఇన్విజిలేటర్ల పాల్గొన్నారు.

## కవ్వంపల్లిని సన్మానించిన టిటిఎల్ఎఫ్ ఇంచార్జ్ లింగంపల్లి రమేష్



**కరీంనగర్ జిల్లా ప్రతినిథి, మార్చి20(పీసీడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ జిల్లా:ఎస్సీ వర్గీకరణ బిల్లును తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించి చట్టబద్రత కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వానికి టిటిఎల్ఎఫ్ తెలంగాణ టీచర్స్ అండ్ లెక్చరర్ ఫోరం మానకొండూరు నియోజకవర్గం ఇంచార్జ్ లింగంపల్లి రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. రమేష్ మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా కొనసాగుతున్న వర్గీకరణ ఉద్యమం నేడు కార్యరూపం దాల్చిందని, అన్ని కులాలకు సమన్వయం జరుగుతుందని మాదిగ మరియు మాదిగ ఉప కులాలు అందరికీ కూడా సముచిత న్యాయాన్ని అందించే విధంగా ఈ వర్గీకరణ ఉంటుందని తెలిపారు. వర్గీకరణ కు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి మరియు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కి లింగంపల్లి రమేష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# జమిలి ఎన్నికలతో దేశం మొత్తం లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు...

- వన్ నేషన్ , వన్ ఎలక్షన్ తో దేశానికి ఎంతో మేలు జరిగే అవకాశం..
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ సెన్సార్ బోర్డు మెంబర్ బొంతల కళ్యాణ్ చంద్ర.

**కరీంనగర్ జిల్లా ప్రతినిథి మార్చి 20(పీసీడబ్ల్యు న్యూస్):** వన్ నేషన్ , వన్ ఎలక్షన్ (జమిలి ఎన్నికల) ఎన్నికల నిర్వహణ తో సమూల మార్పులు వస్తాయని , లోక్ సభ, అసెంబ్లీలకు కలిపి దేశం మొత్తం ఒకేసారి ఎన్నికలు చేపట్టడం వల్ల దేశానికి లాభమే తప్ప నష్టం లేదని, పైగా ఎంతో మేలు జరిగే అవకాశం ఉందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ సెన్సార్ బోర్డు మెంబర్ కళ్యాణ్ చంద్ర అన్నారు. బిజెపి తిమ్మాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో వన్ నేషన్ , వన్ ఎలక్షన్ వర్క్ షాప్ కార్యక్రమం మహాత్మా నగర్ లోని శ్రీ తాపాల లక్ష్మీనరసింహస్వామి దేవాలయ కళ్యాణ మండపంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తే సమయం ఆదాతో పాటు రెండుసార్లు ఎన్నికలు జరగకుండా వారంతా పరిపాలనపై దృష్టి పెట్టడానికి అవకాశం ఉంటుందన్నారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలకు తరుచూ ఎన్నికల కోడ్ అడ్డంగా మారడం కూడా తగ్గుతుందన్నారు. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఓటర్ల పోలింగ్ శాతం కూడా గణనీయంగా పెరుగుతుందన్నారు. ముఖ్యంగా స్వాతంత్రం వచ్చిన తర్వాత 1967 వరకు దేశంలోని అన్ని రాష్ట్రాలకు, లోక్ సభకు ఒకేసారి ఎన్నికలు జరిగేవని, ఆ తర్వాత కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలు రద్దు కావడం, 1970 లో ఏడాది ముందే లోక్ సభ రద్దు చేయడంతో ఈ విధానం మారిపోయిందన్నారు. 1983లో ఎన్నికల కమిషన్ మరోసారి జమిలి ఎన్నికల ప్రతిపాదనను తెరపైకి తెచ్చిందని , 1999లో లా





కమిషన్ నివేదిక ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని లేవనెత్తిన అది ఆచరణలోకి రాలేదన్నారు. రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్ సభ ఎన్నికల కోసం కేంద్ర ప్రభుత్వం భారీగా ఖర్చులు చేస్తుందని , వేర్వేరు సమయాల్లో ఎన్నికలు నిర్వహించడం వల్ల జరుగుతున్న భారీ ఖర్చులను అరికట్టడానికి, ప్రజా ధనాన్ని వృధా కాకుండా, ఎన్నికల నిర్వహణలో సమూల మార్పులు చేపట్టడానికి జమిలి ఎన్నికలను తీసుకురావాల్సిన అవసరం ఉందని మోడీ ప్రభుత్వం భావించిందన్నారు. ఆదిశగానే 2016 లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జమిలి ఎన్నికల ఆలోచనలను ప్రతిపాదించగా, దీనిపై 2017లో నీతి ఆయోగ్ కసరత్తు చేసిందన్నారు. 2022 డిసెంబర్లో జెమిని ఎన్నికలపై లా కమిషన్ వివిధ పార్టీలు, ఈసీ, అధికారులు ,విద్యావేత్తలు, నిపుణుల, అభిప్రాయాలను ఆహ్వానించిందన్నారు. ఆ తదనంతరం కేంద్ర ప్రభుత్వం మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీని కూడా ఏర్పాటు చేసిందన్నారు. దీనిపై కమిటీ కేంద్ర ప్రభుత్వానికి నివేదిక కూడా అందజేసిందన్నారు. ప్రధానంగా ఈ నివేదికలో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించేందుకు అవసరమైన రాజ్యాంగ సవరణలు, చట్టపరమైన మార్పులను సూచించిందని , అలాగే ఈ జమిలి ఎన్నికల విధానం ద్వారా ఎన్నికల నిర్వహణ ఖర్చులు తగ్గించి, అభివృద్ధి, సామాజిక ఐక్యతను పెంపొందించవచ్చని కమిటీ పేర్కొందన్నారు. కమిటీ నివేదికను కేంద్ర కేబినెట్ ఆమోదించిందని తెలిపారు. ఈ ప్రతిపాదన చట్టంగా మారితే, లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరుగుతాయని, . అనంతరం 100 రోజుల్లోగా నగర, పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలనే యోచన ఉంద న్నారు.కమిటీ సిఫార్సులను అమలు చేయడానికి పార్లమెంట్ ఆమోదంతో పాటు, కొన్ని రాజ్యాంగ సవరణలకు రాష్ట్రాల అసెంబ్లీలు కూడా ఆమోదం తెలపాలని, ఈ ప్రతిపాదనపై రాజకీయ పార్టీల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నాయని, కొన్ని పార్టీలు జమిలి, ఎన్నికలపై మద్దతు తెలుపుతుంటే, మరికొన్ని వ్యతిరేకిస్తు, పనికిమాలిన రాజకీయాలు చేస్తున్నాయన్నారు. జమిలి ఎన్నికలపై ప్రజల్లో చర్చ జరగాలన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, ఓబీసి మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్,కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు బోనాల మోహన్,అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్,బుర్ర శ్రీనివాస్ గౌడ్,కానుగంటి మధుకర్ రెడ్డి,జంగ సునీల్ రెడ్డి,అన్నాడి రమణారెడ్డి,సిరిసిల్ల నర్సయ్య,గొల్లపెల్లి మల్లేశం గౌడ్, జాడి రాజు,వర్ణ దేవేందర్ రెడ్డి,బండి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ చట్టం

- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగ



**రామడుగు,మార్చి20(పీసీడబ్ల్యూ న్యూస్):** మందకృష్ణ మాదిగ సుదీర్ఘ కాలం మడమ తిప్పకుండా రాజీలేని పోరాటం చేయడం వలన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందిందని రామడుగు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు ఎస్సీ వర్గీకరణ



ఆమోదం పొందడాన్ని స్వాగతిస్తూ ఎమ్మార్పీఎస్ , ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు నిర్వహించడం జరిగింది.అలాగే మాదిగ అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాణసంచా కాల్చిమితాయిలుపంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిస్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగ మాట్లాడుతూ " మంద కృష్ణ మాదిగ లేకుంటే ఎస్సీ వర్గీకరణ పోరాటం లేదని అన్నారు.తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ ఆమోదం పొందడం ద్వారా 70 ఏళ్ల మాదిగల కల నెరవేరిందని అన్నారు.డా.అంబేద్కర్ దళితులకు రిజర్వేషన్లు అందిస్తే మంద కృష్ణ మాదిగ ఆ రిజర్వేషన్లను దళితుల్లోని అన్ని కులాలకు అందిస్తున్నారని అన్నారు.న్యాయమైన లక్ష్యం కోసం పోరాటం బలంగా చేస్తే ఏనాటికైనా విజయం వరిస్తుందని ఎమ్మార్పీఎస్ ఉద్యమం రుజువు చేస్తుందని అన్నారు.మాదిగ అమరుల త్యాగాలు ఉద్యమం లక్ష్యం వైపు సాగేలా నడిపించాయని ,అమరులకు జోహార్లు తెలిపారు.ఎస్సీ వర్గీకరణ కోసం సహకరించిన అన్ని పార్టీలకు , సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు.ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలులోకి తీసుకురావాలని కోరారు.కొత్తూరి రాజన్న మాదిగఎమ్మెస్పి జిల్లా ఉపాధ్యక్షులుతడగొండ శంకర మాదిగఎమ్మెస్పి జిల్లా ప్రధాన కార్యదర్శినాగి శేఖర్ మాదిగ జెట్టిపల్లి అనీల్ మాదిగ కొత్తూరు లచ్చయ్య మాదిగశెనిగరపు హన్మయ్య మాదిగ బడుగు బక్కయ్య మాదిగ బూత్కూరి అంజయ్య మాదిగ చిలుముల కనకయ్య మాదిగ బూత్కూరి శ్రీనివాస్ మాదిగ రమేష్ మాదిగ బడుగు శంకర్ మాదిగ బడుగు కృష్ణ మాదిగ మాదిగ చిలుముల అంజయ్య మాదిగ చిలుముల నరసయ్య మాదిగ బూత్కూరి చంద్రయ్య మాదిగ మాదిగ బూత్కూరి నరసయ్య మాదిగ బూత్కూరి లచ్చయ్య మాదిగ చంటి లచ్చయ్య మాదిగ చంటి నరసయ్య మాదిగ దుబ్బాసి అంజయ్య మాదిగలు పాల్గొన్నారు.

# భద్రకాళి చెరువు పూడికతీత పనులను మరింత వేగవంతం చేయాలి



- రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

**హనుమకొండ, మార్చి 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** వచ్చే వానకాలం సీజన్ రాకకు ముందుగానే భద్రకాళి చెరువు పూడికతీత పనులు పూర్తి కావాలని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం భద్రకాళి చెరువు పూడికతీత పనులను వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె అర్.నాగరాజు, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు పూడికతీత పనుల వివరాలను కలెక్టర్, అధికారులు మంత్రికి వివరించారు. ప్రతిరోజు చెరువు పూడికతీత పనులు కొనసాగుతున్నాయని, సోమవారం నుండి విద్యుత్ లైట్లను, తగినంత సిబ్బందిని ఏర్పాటు చేసి రాత్రి వేళలోనూ పూడికతీత మట్టి తరలింపు ప్రక్రియను మరింత వేగవంతం చేస్తామని హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య మంత్రి కి వివరించారు. అదేవిధంగా పూడిక మట్టిని తీసుకుని వెళ్లి వచ్చే వాహనాలకు రెండు వైపులా అంతర్గత రోడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు ఉన్న మార్గం ద్వారా వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్న దృష్ట్యా మరో మార్గాన్ని సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. చెరువు పూడికతీత పనులు, అందుకు సంబంధించిన ఏర్పాట్లను సాగునీటి పారుదల శాఖ ఈఈ శంకర్ మంత్రికి వివరించారు. అదేవిధంగా జూ పార్క్ వైపు నుండి వచ్చే మురుగునీరును భద్రకాళి చెరువులో చేరకుండా ప్రణాళికను రూపొందిస్తే బాగుంటుందని కుడా ఛైర్మన్ వెంకట్రాంరెడ్డి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి స్పందిస్తూ చెరువులోకి మురుగు నీరు చేరకుండా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా బయటికి వెళ్లేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వర్షాకాలం నాటికి చెరువు పూడికతీత పనులు పూర్తయ్యే విధంగా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. చెరువు పూడికతీయడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, కుడా పీవో అజిత్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## నేటి నుండి ఎస్ఎస్సి పరీక్షలు..

**రామడుగు, మార్చి 20(పిసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా నేటి నుండి పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు ప్రారంభం కానున్నాయి ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం12.30 వరకు జరుగుతాయని ఎంఈఓ వేణు కుమార్ తెలిపారు.. రామడుగు మండల కేంద్రాల్లోని జెడ్పి పాఠశాలలో 280 గోపాల్ రావు పేట జెడ్పి పాఠశాలలో 270 విద్యార్థులు పరీక్షలు హాజరుకానున్నట్లు తెలిపారు. గోపాల్రావుపేటలో పద్మజ సిఎస్ గా శ్రీనివాస్ డివో గా రామడుగులో రంగనాథ శర్మ సి ఎస్ గా దయాకర్ డిఓ గా విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చిత్రపటానికి కాంగ్రెస్ నాయకుల పాలాభిషేకం



**రామడుగు, మార్చి 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం రోజున రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అవుతుందన్న రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జవాజి హరీష్ (మాజీ ఎంపీపీ) చొప్పదండి నియోజకవర్గం శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ శాసనసభలో ఏకగ్రీవ ఆమోదం తెలిపినందుకు రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ముందుగా రాజ్యాంగ ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలేసి నివాళులు అర్పించారు అనంతరం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి కి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ కి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి చొప్పదండి నియోజకవర్గం శాసన సభ్యులు మేడిపల్లి సత్యం కి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియా కోఆర్డినేటర్లు ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం: జిల్లా ఎస్పి కిరణ్ ఖరే

## - మండల కేంద్రంలో ఎస్ఐ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో బ్యానర్ ఏర్పాటు




**చిట్యాల, మార్చి 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు యువత, విద్యార్థులు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్ కోసం బాటలు వేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే ఒక ప్రకటనలో తెలిపారు. గంజాయి, డ్రగ్స్ మహమ్మారిని ప్రారంభ దశలోనే గుర్తించి, నివారించాలని, డ్రగ్స్, గంజాయి విక్రయ దారులు యువతనే లక్ష్యంగా చేసుకుని తమ కార్యకలాపాలను కొనసాగిస్తారని, యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడడం వలన క్రమేపి ఆరోగ్యం క్షీణించడంతో పాటు అది ఒక వ్యసనంగా మారుతుందని, నేర ప్రవృత్తి వైపు దారితీస్తుందన్న విషయం గమనించాలని పేర్కొన్నారు. తద్వారా కుటుంబ సభ్యులు, బంధువులకు దూరమవుతారని అన్నారు. చెడు అలవాట్లకు బానిసై, యువత చెడిపోవద్దని ఎస్పి గారు సూచించారు.జిల్లాలో డ్రగ్స్, గంజాయి సంబధిత సమాచారం తెలిస్తే 87126 58111 నెంబర్ కు ఫోన్ చేసి ఇన్ఫర్మేషన్ ఇవ్వాలని, డ్రగ్స్, గంజాయి నిర్మూలనలో ప్రజలు భాగస్వాములు కావాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్పీ పేర్కొన్నారు. డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలు విక్రయిస్తే చట్ట పరంగా కఠిన చర్యలు తప్పవని ఎస్పి కిరణ్ ఖరే హెచ్చరించారు.

# పోచమ్మ టెంపుల్ శంకుస్థాపన గండ్ర సత్యనారాయణ రావు,,!

**భూపాల్ పల్లి, మార్చ్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆముదలపల్లి గ్రామంలో పోచమ్మ దేవాలయానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాలు మరియు పల్లెల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని ఆయన పేర్కొన్నారు. ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చంద్రగిరి సురేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు కూచన సాంబయ్య గ్రామ పెదాలు అబ్బినేని సత్యం యూత్ కాంగ్రెస్ నాయకులు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# సుప్రీంకోర్టు నిర్ణయం ప్రకారం రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో ఆమోదం

**● మాదిగలు మందకృష్ణ మాదిగ మాటలను నమ్మవద్దు- ఆరేపల్లి మోహన్ మాజీ శాసనసభ్యులు**

**కరీంనగర్ టౌన్ మార్చి 20(పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు రాహుల్ గాంధీ పాదయాత్రలో బీసీ కుల గణన చేస్తామని మాట ఇచ్చిన ప్రకారం రాహుల్ గాంధీ సూచన మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రివర్గానికి బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ కి శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు లకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామనీ మాజీ శాసనసభ్యులు ఆరేపల్లి మోహన్ అన్నారు, రాష్ట్రంలో మాలా మాదిగ నేతకాని బుడిగజంగాలు ఈ నాలుగు జాతులే అన్ని రంగాల్లో ముందున్నాయి,1994లో మందకృష్ణ మాదిగ ఉద్యమం చేపట్టి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ద్వారా మాదిగ ఉద్యమం ఉవ్వెత్తున లేచింది ఎన్నో సందర్భాల్లో బిజెపి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పి చేయని సందర్భంలో చిట్టచివరికి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుకూలంగా ఏబిసిడి వర్గీకరణ చేయాలని సదుద్దేశంతో తీర్పు వచ్చిన సుమారు గంటలోపే ముఖ్యమంత్రి స్వయంగా శాసనసభలో వర్గీకరణ చేస్తాం అని చెప్పి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు కట్టుబడి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందని చెప్పి దానికి అనుకూలంగా వన్ మెన్ కమిషన్ వేయడంతో పాటు అంతకుముందు సుప్రీంకోర్టులో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమమైన న్యాయవాదులను సుప్రీంకోర్టులో నియమించి వారికి తగిన ఫీజు



చెల్లించి కోర్టులో కేసు గెలవడానికి పెద్దలు రేవంత్ రెడ్డ చొరవ తీసుకున్నారు తీర్పు వచ్చిన రోజే ముఖ్యమంత్రి ఏక సభ్య కమిషన్ వేసి 34 కులాల దరఖాస్తులు తీసుకొని పరిశీలించిన మీదట కమిషన్ నివేదిక ఆధారంగా ఏబిసిడి వర్గీకరణ చేయడానికి ముందుకు వచ్చి నిన్నటి రోజున అసెంబ్లీలో ఏకగ్రీవంగా బిల్లు పాస్ అయ్యేలా చూసినందుకు రేవంత్ రెడ్డికి కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డికి కో చైర్మన్ దామోదర రాజ నరసింహకి సహకరించిన మంత్రివర్గ సభ్యులు పొన్నం ప్రభాకర్ కి దుద్దిల్ల శ్రీధర్ బాబుకి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము, ఏబిసిడి వర్గీకరణ ద్వారా ఎలా లాభం జరుగుతోందని కొందరికి సందేహం ఉండవచ్చు ఇది ఎవరికి నష్టం చేసేది కాదు అందరికీ లాభం చేకూరుతుందని అన్నారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకారం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ మరియు బీసీలకు 42% రిజర్వేషన్లు ఎంతో లాభం చేకూరే విధంగా ఉన్నాయన్నారు, కుల గణన దేశానికే రోల్ మోడల్ అని రేవంత్ రెడ్డి గారు ఎన్నో వ్యయ ప్రసారాల కోర్చి కులగనన విషయంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చాకచక్యంగా వ్యవహరించి శాసనసభలో ఆమోదింప చేయడం శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సమన్వయంతో బిల్లు పాస్ అయ్యేలా చూసి చట్టబద్ధత తీసుకొచ్చినందుకు కాంగ్రెస్ శ్రేణులు కాకుండా తెలంగాణ ప్రజలందరూ కూడా హర్షాన్ని తెలియజేస్తున్నారు. ఎస్సీ వర్గీకరణలో దేశం లో ఎక్కడ చేయని విధంగా సుప్రీంకోర్టు ఆదేశాలు రాగానే వర్గీకరణ చేయడం ఎస్సీ సోదరులందరికీ సంతోషదాయకమని అలాగే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించినందుకు బడుగు బలహీన వర్గాలకు సంతోషం కలిగించే విషయమని అన్నారు, బహుజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు మారంపల్లి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. తెలంగాణలో ఏబిసిడి వర్గీకరణ మాదిగ సోదరుల ఆత్మగౌరవానికి దక్కిన ఫలితమని మూడు దశాబ్దాల పాటు జరిగిన పోరాటంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు బిల్లు పాస్ అయ్యేలా చూసిన మంత్రి వర్గ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాడె శంకర్ ,సముద్రాల అజయ్, గాలి అనిల్ కుమార్, జీడి రమేష్, పోతారపు సురేందర్, హస్తపురం తిరుమల, స్వరూప, గజ్జె లక్ష్మణ్ ,రమేష్ గౌడ్, పాల్గొన్నారు.

# వన్ నేషన్ , వన్ ఎలక్షన్ విధానం 1967లోనే ఉంది...

**● దేశవ్యాప్తంగా ఒకేసారి జమిలి ఎన్నికతో అనేక ప్రయోజనాలు... ● దేశ భవిష్యత్తు కోసం నేడు జమిలి ఎన్నికలే శ్రేయస్కరం...**

**● బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...**

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి మార్చి 20(పీసీడబ్ల్యూ న్యూస్):** వన్ నేషన్ , వన్ ఎలక్షన్ విధానం (జమిలి ఎన్నికల) 1967 లోనే ఉందని , ఆ రోజున దేశవ్యాప్తంగా లోక్ సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరిగాయని , జమిలి ఎన్నిక విధానం కొత్తేమీ కాదని , ప్రస్తుత పరిస్థితుల్లో దేశ భవిష్యత్తు కోసం జమిలి ఎన్నికలే శ్రేయస్కరమని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం రోజున జమ్మికుంట బిజెపి శాఖ ఆధ్వర్యంలో వన్ నేషన్ , వన్ ఎలక్షన్ వర్క్ షాప్ ప్రోగ్రాం జరిగింది. ఈ వర్క్ షాప్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ వన్ నేషన్ , వన్ ఎలక్షన్ తో ఎన్నికల నిర్వహణలో సమూల మార్పులు వస్తాయని , లోక్ సభ, అసెంబ్లీలకు కలిపి దేశం మొత్తం ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే భారీగా ప్రభుత్వ ధన వృధా ఖర్చులుతగ్గుతాయన్నారు.కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తే సమయం ఆదాతో పాటు పదేపదే పలుమార్లు ఎన్నికలు జరగకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిపాలనపై దృష్టి పెట్టడానికి అవకాశం ఉంటుందన్నారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలకు తరుచూ ఎన్నికల కోడ్ అడ్డంగా మారడం కూడా తగ్గుతుందన్నారు. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఓటర్ల పోలింగ్ శాతం కూడా గణనీయంగా పెరుగుతుందన్నారు. ముఖ్యంగా స్వాతంత్రం వచ్చిన తర్వాత 1967 వరకు దేశంలోని అన్ని రాష్ట్రాలకు, లోక్ సభకు ఒకేసారి



ఎన్నికలు జరిగేవని, ఆ తర్వాత కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలు రద్దు కావడం, 1970 లో ఏడాది ముందే లోక్ సభ రద్దు చేయడంతో ఈ విధానం మారిపోయిందన్నారు. 1983లో ఎన్నికల కమిషన్ మరోసారి జమిలి ఎన్నికల ప్రతిపాదనను తెరపైకి తెచ్చిందని , 1999లో లా కమిషన్ నివేదిక ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని లేవనెత్తిన అది ఆచరణలోకి రాలేదన్నారు. రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్ సభ ఎన్నికల కోసం కేంద్ర ప్రభుత్వం భారీగా ఖర్చులు చేస్తుందని , వేర్వేరు సమయాల్లో ఎన్నికలు నిర్వహించడం వల్ల జరుగుతున్న భారీ ఖర్చులను అరికట్టడానికి, ప్రజా ధనాన్ని వృధా కాకుండా, ఎన్నికల నిర్వహణలో సమూల మార్పులు చేపట్టడానికి జమిలి ఎన్నికలను తీసుకురావాల్సిన అవసరం ఉందని మోడీ ప్రభుత్వం భావించిందన్నారు. ఆదిశగానే 2016 లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జమిలి ఎన్నికల ఆలోచనలను ప్రతిపాదించగా, దీనిపై 2017లో నీతి ఆయోగ్ కసరత్తు చేసిందన్నారు. 2022 డిసెంబర్లో జెమిని ఎన్నికలపై లా కమిషన్ వివిధ పార్టీలు, ఈసీ, అధికారులు ,విద్యావేత్తలు, నిపుణుల, అభిప్రాయాలను ఆహ్వానించిందన్నారు. ఆ తదనంతరం కేంద్ర ప్రభుత్వం మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీని కూడా ఏర్పాటు చేసిందన్నారు. దీనిపై కమిటీ కేంద్ర ప్రభుత్వానికి నివేదిక కూడా అందజేసిందన్నారు. ప్రధానంగా ఈ నివేదికలో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించేందుకు అవసరమైన రాజ్యాంగ సవరణలు, చట్టపరమైన మార్పులను సూచించిందని , అలాగే ఈ జమిలి ఎన్నికల విధానం ద్వారా ఎన్నికల నిర్వహణ ఖర్చులు తగ్గించి, అభివృద్ధి, సామాజిక ఐక్యతను పెంపొందించవచ్చని కమిటీ పేర్కొందన్నారు. కమిటీ నివేదికను కేంద్ర కేబినెట్ ఆమోదించిందని తెలిపారు. ఈ ప్రతిపాదన చట్టంగా మారితే, లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరుగుతాయని, . అనంతరం 100 రోజుల్లోగా నగర, పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలనే యోచన ఉంద న్నారు.కమిటీ సిఫార్సులను అమలు చేయడానికి పార్లమెంట్ ఆమోదంతో పాటు, కొన్ని రాజ్యాంగ సవరణలకు రాష్ట్రాల అసెంబ్లీలు కూడా ఆమోదం తెలపాలని, ఈ ప్రతిపాదనపై రాజకీయ పార్టీల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నాయని, కొన్ని పార్టీలు జమిలి, ఎన్నికలపై మద్దతు తెలుపుతుంటే, మరికొన్ని వ్యతిరేకిస్తు, పనికిమాలిన రాజకీయాలు చేస్తున్నాయన్నారు. జమిలి ఎన్నికలపై ప్రజల్లో చర్చ జరగాలన్నారు. ఈ ప్రోగ్రాం లో జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు , వన్ నేషన్ వన్ ఎలక్షన్ జమ్మికుంట పట్టణ కన్వీనర్ ఆకుల రాజేందర్, కో కన్వీనర్ జీడిమల్లేష్ , జడల శ్రీనివాస్, కోరే రవీందర్, కేతు పెల్లి రమాదేవి , పోలింగ్ బూత్ అధ్యక్షులు, కుల సంఘ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓయు విద్యార్థిల హక్కులు హరిస్తున్న సర్కులర్

**● ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ● విద్యార్థి సంఘాల హక్కులకు భంగం కలిగే నియంతృత్వ అప్రజాస్వామిక సర్కులర్ను తక్షణమే వాపస్ తీసుకోవాలి**

**● తెలంగాణ ప్రజా ఫ్రంట్ డిమాండ్**




**హైదరాబాదు మార్చి 20 (పీసిడబ్ల్యూ న్యూస్):** ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు సరైనటువంటి మౌలిక సదుపాయాలు లేనప్పుడు విద్యార్థి సంఘాలు వాటిపై అడిగే హక్కు ఉంటుంది ప్రజాస్వామ్యంగా విద్యార్థి సమస్యల పట్ల మాట్లాడనివ్వకుండా ఆంక్షలు పెట్టడం అంటే విద్యార్థులను పేద విద్యార్థులను చదువు నుండి దూరం చేయడమే అవుతుంది అంటే ప్రభుత్వంలో ఉన్న విశ్వవిద్యాలయాలను భవిష్యత్తులో లేకుండా చేయడానికి ఇది ఒక నిదర్శనం ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను మూసివేసి కార్పొరేట్ విశ్వవిద్యాలయాలను నెలకొల్పుతూ ఉన్నత విద్య నుండి దళిత అణగారిన పేద వర్గాల విద్యార్థులను విద్య నుండి దూరం చేయడానికి ప్రభుత్వం చేస్తున్న కుట్ర పన్నాగం.మాది ప్రజా ప్రభుత్వం మేము ప్రజా పాలన కొనసాగిస్తున్నా మని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అంటే ప్రశ్నించే వారి గొంతు నొక్కడం ప్రజాపాలన అంటే విద్యార్థులను విద్యకు దూరం చేయడమా? ప్రజాపాలన అంటే విద్యార్థుల ప్రజాస్వామ్య హక్కుల కోసం పనిచేస్తున్న విద్యార్థి సంఘాలు లేకుండా చేయడమా? ప్రజాపాలన అంటే ప్రభుత్వ విశ్వ విద్యా లయాల్ని ఎత్తేసి కార్పొరేట్ విశ్వ విద్యాలయాల్ని నెల కొల్పడమా? ఈ అప్రజాస్వామిక విధానం దేనికి సంకేతం రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలి ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ రూపంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన రాజ్యాంగ వ్యతిరేకమైన, అప్రజాస్వామికమై విద్యార్థుల, విద్యార్థి సంఘాల హక్కులకు భంగం కలిగే అప్రజాస్వామిక సర్కులర్ను వెంటనే ఉపసంహరించుకొని విశ్వవిద్యాలయాల్లో ప్రజాస్వామిక వాతావరణం నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధిని నిలబెట్టుకోవాలని కోరుతున్నాం.అంతేకాకుండా విశ్వవిద్యాల యాలలో ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి రేపటి భావితరాలను మంచి పౌరులుగా అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము.రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలలో ఎటువంటి ఆంక్షలు లేకుండా అనిచివేత లేకుండా ప్రజాస్వామ్య వాతావరణం నెలకొల్పాలి విద్యార్థుల విద్యార్థి సంఘాల హక్కులకు భంగం కలగకుండా విద్యార్థి సంఘాలకు స్వేచ్ఛ వాతావరణం కల్పించాలని ఆప్రజాస్వామికమైన సర్కులర్ను తక్షణమే రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. లేనిపక్షంలో అన్ని విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు, మేధావులు, కవులు, రచయితలు, కళాకారులు, ప్రజాస్వామిక వాదులు, ప్రతిపక్ష పార్టీలను ఐక్యం చేసి రాజ్యాంగబద్ధంగా పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సి వస్తుంది. ఈ అవకాశానికి తావివ్వకుండా విశ్వవిద్యాలయాలలో శాంతి వాతావరణం నెలకొల్పి ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని నిజాయితీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కమిటీభూషణ్, రాష్ట్ర కన్వీనర్ సంజీవరావు, అంబన్న, సత్తయ్య, రమాదేవి, ప్రభాకర్, రామారావు, ప్రవీణ్ కుమార్, నరసింహారెడ్డి, రాష్ట్ర కో కన్వీనర్లు పాల్గొన్నారు.